## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంపుటి: 03 సంచిక: 10 ఆదివారం, 4 ఆగస్టు, 2024 RNI NO: APTEL16151 పేజీలు: 12 వెల: 2




## కృష్ణా ఆయకట్టుకు నీరు..

### ఎగువ నుంచి భారీ వరద, ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో విడుదలకు నిర్ణయం

### 14 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు ఊపిరి.. 'గోదావరి'పై 15 రోజుల్లో సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 3 : కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నిండటంతో.. వాటి కింద ఉన్న ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొద్ది రోజులుగా ఎగువ నుంచి కృష్ణమ్మకు భారీగా వరద వస్తుండటంతో జలాశయాలన్నీ నిండు కుండలా మారాయి. దీంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో కృష్ణా ప్రాజెక్టుల కింద 14.05 లక్షల ఎకరాలకు 125 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. రాష్ట్ర స్థాయి సాగునీటి విడుదల ప్రణాళిక కమిటీ చైర్మన్ ఈఎన్‌సీ (జనరల్) అనిల్ కుమార్ నేతృత్వంలో శనివారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్(ఆర్డీఎస్) నుంచి నాగార్జున సాగర్ దాకా ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో ఈ జలాశయాల కింద పంటలకు నీటిని ఇవ్వడానికి ఇబ్బందుల్లేవని గుర్తించారు. ఇక, గోదావరి బేసిన్‌లో పలు ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవు. దీంతో 15 రోజుల్లో మళ్లీ సమావేశమై నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని నీటి పారుదల శాఖ యోచిస్తోంది. గోదావరి బేసిన్ ప్రాజెక్టుల కింద 17.95 లక్షల ఎకరాలకు 188 టీఎంసీల నీటిని సాగు అవసరాలకు ఇవ్వాలని సర్కారు భావిస్తోంది. మొత్తంగా ఈ సీజన్‌లో కృష్ణా, గోదావరి పరిధిలోని ప్రాజెక్టుల నుంచి 32 లక్షల ఎకరాల్లో పంటల సాగు కోసం 313 టీఎంసీల నీటిని అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## 3 నెలల్లో ఎల్ఆర్ఎస్ పూర్తి

### నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ

### ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పొంగులేటి



హైదరాబాద్, ఆగస్టు 3 : లే అవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్)ను 3 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఇందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. వారు నాలుగేండ్లుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని, అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి వీటిని పరిషరించాలని సూచించారు. అక్రమాలకు తావులేకుండా, నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని స్పష్టంచేశారు. మధ్య దళారుల ప్రమేయం ఉండరాదని, సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని అన్నారు. ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూశాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని, అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసుల సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నందున, క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## తక్కువ జలం.. ఎక్కువ ఫలం

### ఇప్పుడిదే ప్రపంచ సాగు మంత్రం

### తక్కువ నీటితో కాపునిచ్చే బ్లాక్ రైస్,

### తృణధాన్యాలతోనే ఆహారభద్రత సాకారం

### అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక వేత్తల

### సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : తక్కువ జలాలతో అధిక ఫలసాయం అందించే సాగు పద్ధతులే ప్రపంచానికి ఆహారభద్రతను సమకూర్చగలవని ప్రధాని మోదీ అన్నారు. దీనికోసం బ్లాక్ రైస్, తృణధాన్యాల సాగుపై దృష్టి సారించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ అంతర్జాతీయ సదస్సును(ఐసీఏఈ) శనివారం ఢిల్లీలో ఆయన ప్రారంభించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతతోపాటు పోషక విలువలు కలిగిన పంటలను పండించడం ప్రపంచానికి పెద్ద సవాల్‌గా మారిందని మోదీ అన్నారు. ఆహార భద్రత సమస్యకు పరిష్కారం చూపేలా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వాతావరణ పరిస్థితులను తట్టుకుని మంచి పంటను అందించే సాగు విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ అంశానికి పెద్దపీట వేశామని మోదీ తెలిపారు. "అన్నిరకాల వాతావరణాలను తట్టుకోగల 1900 రకాల కొత్త వంగడాలను గత పదేళ్లలో రైతులకు అందించాం. ఈ వంగడాలకు సాధారణ వరి పంటలతో పోల్చితే 25% జలాలు సరిపోతాయి. బ్లాక్‌రైస్ అందరికీ ఇష్టమైన ఆహారంగా మారింది.

## రేపు కలెక్టర్ల సమావేశం

### ఒక్కరోజే నిర్వహణకు నిర్ణయం

### ప్రాథమిక రంగాలపై తొలి చర్చ

### ప్రభుత్వ లక్ష్యాలపై దిశానిర్దేశం

### చేయనున్న సీఎం చంద్రబాబు

### ఎజెండా ఖరారు చేసిన ప్రభుత్వం



జిల్లా కలెక్టర్ల సమావేశంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశాన్ని 5వ తేదీ ఒక్కరోజే నిర్వహించాలని నిర్ణయించింది. అదే రోజు వివిధ శాఖలపై సమీక్ష చేయనుంది. సోమవారం సాయంత్రం కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ం ఎజెండాను ఖరారు చేసింది. జిల్లాల్లో పాలనాపరమైన అంశాలు, విధాన నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు, ఇసుక, వ్యవసాయ రంగం తదితర అంశాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఈ నేపథ్యంలో 5న సచివాలయంలో జరిగే కలెక్టర్ల సమావేశంలో తొలుత ప్రాథమిక రంగాలపైనే చర్చించనున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, అటవీ సంపద, గనులపై తొలి చర్చ జరిగేలా ఎజెండా రూపొందించారు. ఆయా అంశాలపై సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రజెంటేషన్లు ఇస్తారు. వారి ప్రాధాన్యాలు, లక్ష్యాలను కలెక్టర్ల ముందు ఉంచుతారు. మధ్యాహ్న విరామం తర్వాత బడుగు, బహీనన వర్గాల సంక్షేమంపై చర్చ ఉంటుంది. అనంతరం వైద్య, ఆరోగ్యశాఖ, సీజనల్ పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యారంగం, పురపాలన, సీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, హౌసింగ్, జలవనరులు, పౌరసరఫరాలు, పరిశ్రమలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. సాయంత్రం రెవెన్యూశాఖపై చర్చ జరగనుంది. అసైన్డ్, చుక్కల భూములు, ఫ్రీహోల్డ్ అంశం, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల భూ ఆక్రమణలు, అసైన్డ్ భూముల పరాధీనం, అక్రమ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ప్రజెంటేషన్ ఇస్తారు. వైసీపీ నేతల భూ ఆక్రమణలు, దురాగాతాలపై రాష్ట్రవ్యాప్తంగా విచారణ చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో కలెక్టర్ల నుంచి ప్రభుత్వం కీలక సమాచారం తీసుకోవాలని భావిస్తోంది. జిల్లాల వారీగా భూముల ఆక్రమణలపై డేటా తీసుకురావాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్, రహదారులు, ఐటీ, హ్యాండ్లూమ్స్, పర్యాటక శాఖపై కలెక్టర్లు, ఆయా శాఖల ముఖ్యకార్యదర్శులతో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. చివరగా శాంతిభద్రతలపై కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు అధికారులతో జిల్లాల వారీగా సీఎం చర్చించనున్నారు. అనంతరం ఓపెన్ హౌస్ నిర్వహిస్తారు.

**ఉచిత ఇసుకపై చర్చ**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా వేసింది. ఇప్పటికే ఫించన్లను పెంచి బకాయిలతో సహా లబ్ధిదారులకు అందించింది. టైటిల్ చట్టాన్ని రద్దుచేసింది. రైతులు, భూ యజమానులకు కష్టాలు తీసుకొచ్చిన రీసర్వేను నిలిపివేసింది. గృహనిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేందుకు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు అత్యంత కీలకమైన ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోంది. అయితే, రవాణా చార్జీల అంశం కొంత గందరగోళానికి దారితీస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్లు, ప్రజలతో సంప్రదింపులు జరిపి పరిష్కారాలు కనిపెట్టాలని సీఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఉచిత ఇసుక అమలులో ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలపై కలెక్టర్లతో చంద్రబాబు సవివరంగా మాట్లాడనున్నారు.



## వరి, ఇతర పంటల విత్తనాల ఉత్పత్తిని పెంచాలి

### వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సమీక్షలో మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 3 : తెలంగాణలో వరితో పాటు ఇతర పంటల విత్తనాల ఉత్పత్తిని పెంచాలని, అందుకు అధికారులు కొత్త ఆలోచనలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సచివాలయంలో వ్యవసాయ, కో-ఆపరేటివ్, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులు, ఆయా శాఖలకు అనుబంధంగా ఉన్న కార్పొరేషన్ల చైర్మన్లతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నామని సీడ్ కార్పొరేషన్ చైర్మన్, అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,700 మంది విత్తన ఉత్పత్తిదారులు ఉన్నారని, వారంతా నాణ్యత ప్రమాణాల ప్రకారమే విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నారని, ఆ విత్తనాలను ఆగ్రోస్, డీసీఎంఎస్, పీఏసీఎసల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పరి?ధిలోని గోదాములు ఖాళీగా ఉంటున్నాయని, ప్రైవేటు గోదాములు మాత్రం నిండుగా ఉంటున్నాయని.. లోపం ఎక్కడుందో గుర్తించి దాన్ని పరిష్కరించాలన్నారు. వివిధ సంస్థల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములన్నిటినీ పరిరక్షించాలని, వాటిని వినియోగంలోకి తీసుకువచ్చే అంశంపైనా కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు.

# అనంతపురం జిల్లాలో జీతాలు అందక తలడిల్లుతున్న తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ పైలెట్లు

జనసముద్రం న్యూస్ ఆగస్టు, 04, అనంతపురం జిల్లా:అనంతపురం జిల్లాలో గర్భిణీలకు రాకపోకలు చేసేందుకు పనిచేస్తున్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు జీతాలు అందక తల డిల్లిపోతున్నారు. అనంతపురం జిల్లాలో 23 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాలు ఉన్నాయి. మొదటినుంచి వీరికి జీతాలు సక్రమంగా రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈసారికి గత మూడు నెలల నుంచి జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పైలట్ జీతం రూ.8,800లు కాగా కటింగ్లు రూ.930లు పోను రూ.7,870లు చేతికి ఇస్తున్నారు. అయితే గత నాలుగు నెలలుగా జీతాలు అందక దుర్భర జీవితం అనుభవిస్తున్నామని తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలను పోషించుకోవడానికి ప్రతి నెలా అప్పులు చేసి వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. యాజమాన్యం కట్టాల్సిన పీఎఫ్ వాటాని కూడా సిబ్బంది జీతం నుంచి జమ చేసుకుంటున్నారని సిబ్బంది అంటున్నారు. కార్మిక చట్టం ప్రకారం యాజమాన్యం వాటా 50 శాతం, ఉద్యోగి జీతం నుంచి 50 శాతం కలిపి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాకి జమ చేయాలి. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ పైలట్ల విషయంలో యాజమాన్యం వాటా కూడా సిబ్బంది జీతం నుంచి జమ చేసుకుంటున్నారు. ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమోదు చేయడానికి సెల్ఫోన్లు ఇవ్వకుండా కేవలం సిమ్ కార్డులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయితే ఇంటర్నెట్ వాడకానికి కంపెనీ ఇచ్చిన సిమ్ కార్డులు పని చేయడం లేదని, ఇందుకో సం ప్రతి



నెలా రీచార్జ్ చేసుకోవాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. నెట్ సౌకర్యం ఉంటే గాని డేటా ఆన్లైన్ చేయడం వీలుపడదని అంటు న్నారు. పైలట్ ఉద్యోగంతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం కూడా చేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. అరకొర జీతం నుంచి నెట్ బ్యాలెన్స్ రీచార్జ్ చేసుకొని బాలింతలు, గర్భిణుల వివరాలు ఆన్లైన్ చేస్తున్నామని అంటున్నారు. మూడు నెలల జీతాలు బకాయిలు తక్షణమే విడుదల చేసి, ప్రతీ నెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు కోరుతున్నారు.

# రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్**

దామరచర్ల మండలం.ఆగస్టు 3.(జనసముద్రం న్యూస్):కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 23% నుంచి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని,కులగరణ చేస్తామని మాట ఇచ్చి ఇప్పుడు రిజర్వేషన్లు పెంచక ముందే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడం వెనుక అగ్రకులాల కుట్ర దాగి ఉందని ఆరోపించారు,స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచితే సుప్రీంకోర్టు ఒప్పుకోదు అని ఈరోజు చెప్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అగ్రకుల నాయకులు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించేటప్పుడు సుప్రీంకోర్టు ఒప్పుకోదనే విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు,ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగనన చేయాలి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని పార్లమెంట్లో కొట్లాడుతుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ అగ్రకులాల నాయకులు మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచకుండా కుట్ర పన్నడం జాతీయ కాంగ్రెస్ పార్టీ విధానాలకు విరుద్ధమని అన్నారు,గత బిఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా బీసీ లందరూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు పెంచుతాదని ఆశ తోటి ఓట్లేసి



గెలిపిస్తే ఈరోజు బీసీలను ఓడ దాటినంక బోడ మల్లయ్య అనే మాదిరిగా అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు,బీసీలకు రిజర్వేషన్లు పెంచితే వందలో 42 మంది బీసీలు వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచులు,సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీపీలు,జడ్పీటీసీలు,జిల్లా పరిషత్ చైర్పర్సన్లు ఐతరని దానివలన జనరల్ లో కూడా బీసీలు జడ్పీ చైర్మన్ స్థానాలను అధిష్టిస్తారని ఎక్కడ అగ్రకులాలు నాయకులు జడ్పీ చైర్మన్,ఎంపీపీలు,జడ్పీటీసీలు,సర్పంచులు కాకుండా పోతారని భయంతో స్థానిక సంస్థల ఎన్నికలను కులగరణ చేయకముందే బీసీ రిజర్వేషన్ పెంచక ముందే పెడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్, అనిల్, నాగరాజు, సురేష్, శ్రీనివాస్, జానీ, నాగయ్య, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో దేవుడి పేరుతో మోసాలు బలౌతున్న ప్రజలు

జనసముద్రం జిల్లా ప్రతినిధిబీయాదాద్రి భువనగిరి జిల్లాలో దేవుడి పేరు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు ముఖ్యంగా ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారు ముఖ్యంగా భువనగిరి మండలం వీరవెల్లి ఆత్మకూరు మండలం కాటేపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా శిగం ఊగుతూ ప్రజల నుండి భారీగా వసూలు చేస్తున్నారు ప్రజల కు వొచ్చే చిన్న చిన్న సమస్యల కు ఈలాంటి వాళ్ళ దగ్గరకు వస్తున్నారు నిమ్మకాయలు కొబ్బరి కాయలు తెచ్చి తం సమస్యను చెప్పడంతో అతను ఏదో నోటికి వొచ్చిన విధంగా సమాధానం చెపుతుంటారు చదువుకున్న వాళ్ళు కూడా ఈ లాంటి స్వామీజీల వద్దకు రావడం ఆశ్చర్యం కలుగక మానదు ముఖ్యంగా ఆదివారం సోమవారం చాలా మంది స్వామిజిలా వద్దకు వస్తుంటారు ఇక్కడ పార్కింగ్ చేసిన వాహనాలు పదుల సంఖ్యలో వస్తుంటాయి కొన్ని చోట్ల టోకెన్లు కూడా ఇస్తుంటారు అక్కడి కి ఎవరు వెళ్ళినా కొంత మంది అనుచరులు వేరే వాళ్లను బెదిరిస్తుంటారు అమావాస్య వచ్చిందంటే ఆ రోజు పండుగే ఉదయం నుంచి రాత్రి వరకు తంతు కొనసాగుతుంది పట్టించుకోవాల్సిన అధికారాలు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వస్తున్నాయి ఇక్కడ స్వామీజీలు మాత్రం లక్షలు వెనుక వేసుకుంటున్నారు విమర్శలు వస్తున్నాయి అంతే గాక మీ ఇంటికి వొచ్చి మేము బాగు చేస్తామని దానికి సపరేటు రేటు ఉంటది తక్కువల తక్కువ 20000 నుండి 30000



రూపాయలు వరకు గుంజుతున్నరనే ఆరోపణలు వస్తున్నాయి గతంలో ఎస్వోటి పోలీసులు ఒకరిని పోలీస్ కేసు పెట్టి వొదిలి వేయడం తో కొన్ని రోజులు తరువాత ఎద రాజా తదా ప్రభు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికీ అయినా ఇలాంటి వారిపై కట్టిన చర్యలు తీసుకొని ప్రజల ను కాపాడాలని కోరుతున్నారు

# మూడు దశాబ్దాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్ట్ 3మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోశనివారం రోజున చింతగూడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ సంబరాలు నిర్వహించడం జరిగింది తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడం చారిత్రక విజయం అని ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా శనివారం నాడు జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో వర్గీకరణ విజయోత్సవ వేడుకలు జరిపారు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు ఈ సందర్భంగా స్వీట్లు పంచడం జరిగింది ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది వర్గీకరణ పోరాటం న్యాయమైందని సుప్రీంకోర్టు గుర్తించి న్యాయం చేసిందని గత 30 ఏళ్లుగా ఈ తీర్పు కోసం ఎదురుచూసిన మాదిగ జాతికి సుప్రీంకోర్టు వరమిచ్చినట్టుగా తీర్పించింది 2004 సంవత్సరంలో వర్గీకరణ రద్దయిన తర్వాత ఈరోజు వరకు మా ఆవేదన అర్థం చేసుకున్న సుప్రీంకోర్టు న్యాయం వైపు నిలబడి ధర్మాన్ని గెలిపిస్తూ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది ఈ తీర్పు ఉద్యమంలో ప్రాణదానం చేసిన అమరులకు అంకితం ఉద్యమం కోసం తమ భార్య బిడ్డలను సైతం వదులుకొని కష్టపడిన ప్రతి కార్యకర్త ఈ విజయం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై న్యాయమూర్తులు అందరికీ మాదిగ జాతి పక్షాన పాదాభివందనాలు తెలియజేస్తున్నాం వర్గీకరణ కోసం మాట్లాడిన ప్రతి ఒక్కరికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వందనాలు ఇందులో పూర్తి సహకారం అందించిన బిజెపి .



కాంగ్రెస్ . టిఆర్ఎస్. టిడిపి. పార్టీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం సుప్రీంకోర్టు వర్గీకరణకు తీర్పు ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందిస్తూ వెంటనే వర్గీకరణను తెలంగాణలో అమలు చేస్తానని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి గారికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లింగంపల్లి రాజలింగం కొండుకూరి ప్రశాంత్ మామిడిపల్లి అశోక్ కుందూరి లక్ష్మీరాజం జింగిలి సురేష్ కె ప్రదీప్ ఆవునూరి సత్తయ్య వేల్పుల రాజేషు తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పురాలో ఖదీం జామియా ఇస్లామీయ అరేబియా పాఠశాలలొ శనివారం రోజున ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ,మరియు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వారి సౌజన్యంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు ముహమ్మద్ హనీఫ్ పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి ఆరోగ్యంతోనే మంచి సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.చెడు అలవాట్ల వలన కళ్లకు హానికరం కలిగిస్తాయి.పిల్లలు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి అలవాట్లపై శ్రద్ధ వహించాలని వారు ఈ సందర్భంగా అన్నారు.సెల్ ఫోన్,టీవీ కి దూరంగా ఉండాలని వారు పిల్లలకు సూచించారు.కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ సమాజానికి సేవ చేసి వారిని శాంతి పథంలోకి తీసుకురావడమే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి అధ్యక్షోపన్యాసం చేస్తూ విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది వారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నందుకు పాఠశాల యాజమాన్యం రెడ్క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్కు కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ సొసైటీ డివిజన్ కమిటీ ??చైర్మన్ సద్ది వెంకట్రెడ్డి,జిల్లా కమిటీ డైరెక్టర్,క్యాంప్ ఇన్చార్జి ఎస్కే హమీద్ పాష,టౌన్ కమిటీ కన్వీనర్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి



ప్రసంగించారు.ఈ ఉచిత కంటి శిబిరంలో 150 మంది విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ కార్యదర్శి మహ్మద్ కాజీమ్ అహ్మద్,గౌరవ అధ్యక్షుడు అత్తా ఉర్ రెహమాన్,ఉపాధ్యక్షుడు మహమ్మద్ షకీల్,మహమ్మద్ ముస్తఫా ఖాద్రీ,ఇక్బాల్ అహ్మద్,సాదిక్ అలీ,కోశాధికారి రహీముద్దీన్,షుజావుద్దీన్,మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి చదువుకు ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం జియావుద్దీన్ కుమారుడు సైఫ్, మిత్రులు భూమిరెడ్డి పెద్దిరెడ్డి, తేజ యాదవ్

జనసముద్రం న్యూస్ ,ఆగస్టు 04, కడప:



గతంలో ఎంతోమంది విద్యార్థులకు చదువులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు పలువురు అనాథలకు చేయూతనిస్తున్న గుంటూరు ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం జియావుద్దీన్ కుమారుడు సైఫ్,%ు% మిత్రులు భూమిరెడ్డి పెద్దిరెడ్డి, తేజ యాదవ్ తాజాగా ఓ నిరుపేద విద్యార్థికి చదువుకు చేయూతనిచ్చి మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. రహమతా?న్ పల్లె చెందిన బ్రహ్మం రెడ్డి కుమారుడు సుశాంత్ రెడ్డి కి ఉన్నత చదువులకోసం అవసరమైన ఇంజనీరింగ్ కాలేజీ ఫీజు కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . కాలేజీ ఫీజుకు ఆర్థిక సహాయాన్ని అందించిన గుంటూరు ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం జియావుద్దీన్ కుమారుడు సైఫ్,%ు% మిత్రులు భూమిరెడ్డి పెద్దిరెడ్డి, తేజ యాదవ్ లకు సుశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.

**-షెడ్యూల్ క్యాస్ట్ వర్గీకరణకై పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.**

**-ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం.**

జనసముద్రం ఆగస్టు 3 (డోర్నకల్ డివిజన్)

షెడ్యూల్ క్యాస్ట్ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయమని దళిత సంఘాల నాయకుడు పోరాటం చేసి సాధించుకున్న విజయం. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు ఎస్సీ వర్గీకరణ కొరకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మోదుగుల గూడెం ఎమ్మార్పీఎస్ నాయకులు పాలభిషేకం చేశారు. ఎస్సీ ఎస్టి కులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని 15,16 314/2 ఆర్టికల్ ప్రకారం అన్ని రాష్ట్రాలకు అమలు చేయాలని ఆదేశం ఇవ్వడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నామనిఈ సందర్భంగా వెల్లడించారు. కాక గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కొరకు ఎంతో శ్రమతో పాటుపడిన మందకృష్ణ మాదిగ పోరాటాన్ని కొనియాడారు. అనంతరం మోదుగలగూడెం గ్రామంలోని దళిత నాయకుల పోరాటమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కందిపాటి సోమయ్య, కందిపాటి వెంకన్న, ములుగురు వెంకటేశ్వర్లు, కందిపాటి బాబు కందిపాటి ఉపేందర్, నేల మరి మల్లేశం, కందిపాటి కర్ణాకర్ కందిపాటి వినోద్ ,కందిపాటి మహేష్, కందిపాటి వీరేందర్, కందిపాటి నాని, నేలమారి నాగరాజు , నేల మరి రామచంద్ర కందిపాటి బాలు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:03) జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్ లో ఎన్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎన్ కేర్ ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్లలేని వృద్ధులకు, వికలాంగులకు ఆయా ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వలన ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ కేర్ ఆసుపత్రి డాక్టర్లు బృందం వంశీ రెడ్డి, బంధవి రెడ్డి, విజయ , శరణ్య. ఉదయ్ నాగేంద్ర. ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, వెంకటేష్, నరసింహారెడ్డి, విటల్ ముదిరాజ్, దాసు, బ్రహ్మానంద చారి, యాదగిరి, గణేష్, నాగరాజు, సంపత్ రెడ్డి, రాజేష్, వినోద్, విగ్నేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదకు ప్రభుత్వం ద్వారా వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:03)

124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన సౌందర్య గారు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సి ఎం ర్ ఫ్ - ఎల్ఓసి) ద్వారా మంజూరైన 28,500 /- రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఎం ర్ ఫ్ - ఎల్ఓసి మంజూరి పత్రాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు మియపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, మంజుల, శ్రీలత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు త్యాగధనులైన ఉద్యమకారులకు అంకితం

## 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి అన్ని విధాల సహకారం అందించిన అన్ని వర్గాలకు కృతజ్ఞతలు..

## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ.



దామరచర్ల మండలం.ఆగస్టు 3.(జనసముద్రం న్యూస్):భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇవ్వడం హర్షనీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ అన్నారు,దామరచర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు రాజ్యాంగ ఫలాలు ఎస్సీ లోని 59 ఉప కులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారంగా ఏబిసిడిల వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలుగు నేల మీద నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో మొదలైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి గత మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసి చివరికి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగాభారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంతీర్పు ఇవ్వటం హర్షనీయమని తెలిపారు,ఎస్సీ వర్గీకరణ సాధనకై గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, ధర్నాలు,రాస్తారోకోలు,నిరాహార దీక్షలు,పాదయాత్రలు,సైకిల్ యాత్రలు,బహిరంగ సభలు అనేక మిలిటెంట్ పోరాటాలు చేసి పోలీసుల లాఠీచార్జీలు తిని జైలు జీవితాలు గడిపి నిద్రలేని రాత్రులతో కోర్టు కేసులతో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని వారి తమ విలువైన జీవిత సమయాన్ని త్యాగం చేశారని తెలిపారు,వారందరి త్యాగంతోనే మూడు దశాబ్దాల ఉద్యమం నిరంతరం కొనసాగిందని తెలిపారు,అంతిమంగా ధర్మం న్యాయం గెలిచిందని ఈ విజయాన్ని ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు త్యాగధనులైన ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు,సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు ముందు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి తో కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారని అందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షాకికేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి మరియు సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం అసెంబ్లీ సమావేశంలోని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అందుకు తమ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లలో కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారతదేశంలోని మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఎస్సీ వర్గీకరణకు ఇన్నేళ్ల పోరాటానికి మద్దతు పలికిన అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు వర్గీకరణ అమలుకు తమ వంతు సామాజిక బాధ్యతగా అన్ని విధాలు కృషి చేసిన మాదిగ మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సత్కారం.

## దళిత సంఘాల బహుజననాయకుల ఆధ్వర్యంలో సంబరాలు.



జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ ఆగష్టు 3:ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రజాసంఘాలు దళిత సంఘాల బహుజననాయకుల ఆధ్వర్యంలో సంబరాలు.ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలతో సత్కారం. విషయము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మినిస్టర్స్ ఆర్థిక మంత్రి విక్రమార్క కు ధన్యవాదాలు మరియు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీలకు ప్రత్యేక బడ్జెట్ 321 కోట్లు కేటాయించడం అభినందనీయం దీన్ని హర్షం వ్యక్తం చేస్తున్నవారు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు సంతోషిదాయకంగా ఉన్నారు. అలాగే సుప్రీం కోర్ట్ ధర్మసానం ఎస్సి వర్గీకరణ ఆమోదం తెలపడం దీనిని భారత దేశంలో అమలు చేసుకొనుటకు వీలు కల్పించిన దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటి తీర్మానముగా ఆమోదం తెలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రకటించినందుకు తెలంగాణ క్యాబినెట్ ముఖ్యమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపినారు దీనికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు సంఘీభావం తెలిపాలని కోరుకుంటున్నాము .ఎల్కతుర్తి కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్తూరి రత్నాకరు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోవు రమేష్ బాబు. మండల మైనార్టీ సెల్ కన్వీనర్ ఎం.డి అత్తర్ అలీ, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తంగాలపల్లి రమేష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాల్, రిటైర్డ్ పారా మిలిటరీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి బిక్షపతి, ఎంపీటీసీలు గొర్రె ఆదం, బొంకురి ఐలయ్య, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ కార్మిక మండల అధ్యక్షులు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొక్క రాజు, సుదర్శన్, రాజేష్, ఎల్కతుర్తి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు పాక రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, మండల యూత్ నాయకులు గోడిశాల వినయ్ గౌడ్, అంబాల శ్రీకాంత్, నాగరాజ్, భీంరాజ్,ప్రదీప్, వెంకటరమణ,సాహు శనిగరపు తదితరులు.

# అణగారిన వర్గాల తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:03)

అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి సహకరించేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే - వడ్డేపల్లి రాజేశ్వరరావు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం అనేక సమావేశాలు కేసులు పోరాటాలు చేయగా మొన్న ఆగస్టు 1'వ తేదీన సుప్రీంకోర్టులో వర్గీకరణకు సానుకూలంగా తీర్పు రావడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కూకట్ పల్లి దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఇంత జటిలమైనటువంటి సమస్యను న్యాయపరంగా పరిష్కరించి ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి మరియు ఈ యొక్క సుదీర్ఘ పోరాటాన్ని ముందండి నడిపించినటువంటి మందకృష్ణ మాదిగ కి ధన్యవాదాలు తెలియజేస్తూ బాలానగర్ చౌరస్తాలో వీరి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆహ్వానించారు, వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలానగర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రధాని మోడీ మరియు మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి యొక్క అభ్యున్నతిగా సహకరించేటువంటి ప్రభుత్వం కేవలం బిజెపి మాత్రమే అని తెలియజేస్తూ, భారత రాజ్యాంగాన్ని సంరక్షిస్తూ, గౌరవిస్తూ, సంపూర్ణంగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వం కేవలం బిజెపి మాత్రమేనని సబ్కా సాత్ , సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్ అంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ అమలు చేస్తున్నారని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, దళిత మోర్చా నాయకులు, మహిళా నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పచ్చదనం పరిశుభ్రత వివిధ కార్యక్రమాల సమీక్ష సమావేశం..



జనసముద్రం జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమమును ఉద్దేశించి తేది 02.08.2024న భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో 35 మంది వార్డు అధికారులతో మరియు 7 ప్రత్యేక అధికారులతో ప్రభుత్వం వారు జారీ చేసిన యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందస్తుగా తమ తమ వార్డులో శుభ్రం చేయవలసిన స్థలాలను, ఇంటింటి చెత్త సేకరణ, ఇన్స్టిట్యూషన్స్, హాస్టల్స్, బస్టాప్స్, వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటు ప్రదేశాలు, ఆయిల్ బాల్స్ వేయవలసిన ప్రదేశాలు, శుభ్రం చేయవలసిన వాటర్ ట్యాంకుల వివరాలు, ఇంకుడు గుంతలు, పెద్దముడికి కాలువలు నాళాలు శుభ్రం చేయవలసిన ప్రాంతాలు, వీధి కుక్కల సర్వే చేయుట, కూలిపోయే దశలో ఉన్న ఇండ్లను గుర్తించుట, పబ్లిక్ ప్రదేశాలు శుభ్రం చేయుట వంటి పనులు ముందుగానే చూసుకొని ప్రదేశాలను గుర్తించుట గురించి చైర్పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 5.8.2024 నుండి 9.8.2024 వరకు ఐదు రోజులపాటు నిర్వహించబడు ఇట్టి కార్యక్రమమును కమిటీలను వేసి కమిటీలలో వార్డు సభ్యులను, వార్డు అధికారులను, రిసోర్స్ పర్సన్ లను, అంగన్వాడీ టీచర్లను, ఆశా వర్కర్లను మెంబర్లుగా చేసి ఒక టీం ని రూపొందించి మరియు వాటి టీం కి ఒక ప్రత్యేక అధికారిని కేటాయించి రోజుకు 7 వార్డులో చొప్పున షెడ్యూల్ నిర్ణయించి ఖరారు చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రత్యేక అధికారులు చేయవలసిన పనుల గురించి అందరికీ దిశా నిర్దేశం చేసి అందరూ స్వచ్ఛందంగా ఎటువంటి అలసత్వం చూపించకుండా పనులు చేయాలని అలా చేసి మన బోనగిరి మున్సిపాలిటీ అగ్రగామి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజుల రెడ్డి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబీర్ చెరువులో దోమల నియంత్రణ పనులు చేపట్టిన అధికారులు.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:03)

దోమల నియంత్రణ కార్యక్రమంలో బాగంగా 03-08-2024 శనివారం నాడు శంషీ గూడ(ప్రగతి నగర్) అంబీర్ చెరువులో పది రోజుల క్రితం దోమలను నివారించడానికి ఆయిల్ బాల్స్ స్ప్రే చేయడం జరిగింది. తదనంతరం గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మరొక్కసారి దోమల నివారణ కోసం విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం మరలా ఈ రోజు డ్రోన్ సహాయంతో క్రిమి సంహారక మందులు స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ దోమల నియంత్రణ పనులు సహకరించిన ప్రభుత్వ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలనీవాసులు తమ యొక్క పరిసరాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారు తప్పకుండా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.



# మైనారిటీ గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల అందజేత

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:-

శనివారం భువనగిరి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు రెడ్ క్రాస్ భువనగిరి డివిజన్ కమిటీ డైరెక్టర్ ,డాక్టర్. ర్యాకల శ్రీనివాస్ విద్యుత్ ఫ్యాన్లను అందజేశారు.పాఠశాలలో ప్రిన్సిపల్ గంద్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ డిడ్డి బాలాజీ మరియు డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట రెడ్డి గారు పాల్గొని వారు మాట్లాడుతూ.. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచీ ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏను సాధించారు. ఇది హర్షించదగే విషయమని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నడిచే ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందిస్తూ వారికి విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ విద్యుత్ ఫ్యాన్లు అందించడం అభినందనీయమని, పాఠశాల యాజమాన్యం ఇట్టి సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థుల యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం ర్యాఖల శ్రీనివాస్ ను పాఠశాల ప్రిన్సిపల్ ,మరియు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్ హమీద్ పాష, సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ కమిటీ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ఎస్ మల్లేష్ .షుజావుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రజల మనిషి రాజన్న

జనసముద్రం జిల్లా ప్రతినిధిబీ చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14,వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు గారుశంకుస్థాపన చేయడం జరిగినది అనంతరం వార్డు ప్రజలతో మాట్లాడుతూ..వార్డుకి సంబంధించి మీకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేయడానికి ముందున్న అని చెప్పి గౌరవ చైర్మన్ గారు అన్నారు వార్డులో తిరుగుతూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ శ్రీమతి సంధగల్ల విజయ సతీష్, పోలోజు శ్రీధర్ బాబు,నాయకులు తాడూరి పరమేష్, ఉష్కాగుల నాగరాజు,వర్కాల రవి పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ గా శ్రీకాంత్



మల్కాజిగిరి జనసముద్రం ఆగస్టు03:

మల్కాజిగిరి నూతన సబ్ రిజిస్టర్ గా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ అరవింద్ బాబు రాజేంద్రనగర్ కు ప్రభుత్వం బదిలీ చేయడంతో. ఆయన స్థానంలో వికారాబాద్ సబ్ రిజిస్టార్ గా పని చేస్తున్న శ్రీకాంత్ ను రాష్ట్ర ప్రభుత్వం మల్కాజిగిరి కి బదిలీ చేయడంతో మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ గా శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్నారు.పలువురు డాక్యుమెంట్ రైటర్లు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ బీమా చేయించుకోవాలి

## సాతానిగూడెంలో జరిగిన కార్యక్రమంలో తలారి శాంతమ్మకు భీమాచెక్కు అందజేస్తున్న ఏపిజీవిబి రీజినల్ మేనేజర్ ఉదయ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్





కామేపల్లి జన సముద్రం ఆగస్టు 3: వినియోగదారులందరు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చేసుకోవాలని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ ఉదయ్ పండితాపురం శాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు.ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద మండలంలోని సాతాని గూడెం గ్రామానికి చెందిన తాలారి వెంకట రత్నం గతంలో ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ ఏపీజీవీబీ పండితా పురం శాఖ లో చేసుకున్నాడు. అయితే అనారోగ్య కారణాల వలన ఆయన చనిపోవడంతో అతని భార్య శాంతమ్మ కు రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెక్కును సాతానిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు కట్టుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ ద్వారా వ్యక్తి తోపాటు కుటుంబ భద్రత ఉంటుందని అన్నారు.తమ బ్యాంక్ అందించే సేవలు, పంట రుణాల మాఫీ గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ప్రకాష్, నవీన్ క్యాషియర్ ఉపేంద్రమ్మ అటెండర్ రామ నాగయ్య తో పాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ దీపికలు ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జనసముద్రం జిల్లా ప్రతినిధి:యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజు సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు పంపిణీ చేశారు.మొదటి రోజు బొమ్మలరామారం, తుర్కపల్లి,యాదగిరిగుట్ట,రాజపేట మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు..బొమ్మలరామారం మండలంలో 79 మందికి,తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజపేట మండలంలో 76 మందికి,యాదగిరిగుట్ట పట్టణం,మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..(మొత్తం332 చెక్కులు)ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు సాగు నీరు అందలేదన్నారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కి నోచుకోలేదన్నారు.నవాబ్ పేట రిజర్వార్ ద్వారా నియోజకవర్గనికి నీరు అందిచాలని ప్రతిపాదన చేశామన్నారు.బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గలోని పలు తాండలు, గ్రామాల భూములు కోల్పోయారాని,ఇంకా కూడా బాధితులకు నష్టపరిహారం అందలేదని, వారికి నష్టపరిహారం ఇవ్వలని ప్రభుత్వన్నీ కోరామన్నారు.గంధమల్ల చెరువు అభి వృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సశ్యసమలం అవుతుందన్నారు.గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసి,2 టిఎంసిల,వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు.1800కోట్లు రూపాయల తో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేదన్నారు.యాదాద్రి అభివృద్ధి పేరుమీద భూములు గుంజుకోవడం జరిగిందని వారికి ఇప్పటికి పారితోషికం ఇవ్వలేదన్నారు. రైతు బీమా, రైతు భరోసా,కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్ఓసి చెక్కులను ఎప్పటికి అప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం



మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు చేసిన ధర్నా ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు.యాదాద్రి లో నుతంగా 1000గదులతో సత్రం నిర్మాణం చేయాలని సంబంధింత మంత్రిగారిని కోరడం జరిగింద న్నారు. యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు,ఉద్యోగుల ను ఉపేక్షించేది లేదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు. మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు.

# కరాటే ఆరోగ్యంతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తుంది

ఎల్కతుర్తి ఆగస్టు 3 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో నవ సమాజ నిర్మాణానికి నా వంతు కృషికరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు, దృఢ సంకల్పం, క్రమశిక్షణ, మనో ధైర్యాన్ని పెంపొందిస్తుందని పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధానోపాధ్యాయులు రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) అన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విద్యా బోధనలు చెబుతూనే.. మరోపక్క విడదీ సమయంలో విద్యార్థులకు కరాటే విద్య పై తర్ఫీదు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ.. కరాటే అనేది విద్యార్థుల యొక్క మానసిక, శారీరక, అంతర్గత శక్తులను బయటికి తీస్తూ వారికి ఆత్మరక్షణతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే విధంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆర్కే తన మనోగతాన్ని తెలియజేస్తూ తను చిన్నతనంలోనే అనేక రకాల ఆట పాటలను, కరేటే ను నేర్చుకొని నేడు జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే అవకాశం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా తన విద్యార్థులకు విద్యతోపాటు ఇతర కళలను నేర్పించేందుకు తన యొక్క విలువైన కాలాన్ని తప్పకుండా కేటాయించి నవ సమాజ నిర్మాణానికి విద్యార్థులను తయారు చేసేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని, ఆయన చిన్నతనము లోనే కరాటే విద్యతో పాటు ఇతర కళలను కూడా నేర్చుకున్నానని,నేడు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు విద్య సేవలను అందిస్తున్నందుకు గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.అంతే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించినప్పటికీ కూడా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు చేర్పించడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. గ్రామంలోని తల్లిదండ్రులందరూ చైతన్యవంతులై తమ యొక్క విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించినట్లయితే తప్పకుండా తన అమూల్యమైన సేవలను విద్యార్థులకు అందించి, వారి జీవితాలను ప్రగతి సాధకులుగా తీర్చిదిద్దే వేదిక ప్రభుత్వ పాఠశాలలది అన్నారు. నేడు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఇలాంటి ఆత్మస్థైర్యం,ఆత్మరక్షణ కొరవడిందని, ప్రభుత్వ పాఠశాలలో ఆట పాటల తో పాటు అనేక సామాజిక, సాంఘిక కార్యక్రమాలు ఉంటాయి. వాటి ని నేర్చుకోవడం వల్ల స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులలో ఒక నాయకత్వ లక్షణాలు పెంపొందించబడటమే గాక అనేక అంశాలలో వాళ్లు ప్రగతి సాధకులుగా నిర్దేశించబడతారని తెలియజేశారు.

# చిగురుమామిడి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

### మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

### చిన్న మూల్కనూర్ లో నాటు వేస్తున్న మహిళా రైతులతో మాట ముచ్చట

### రుణమాఫీపై మంత్రితో రైతన్నల సంతోషం

చిగురుమామిడి, జనసముద్రం న్యూస్ ఆగస్టు3:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా సుందరగిరి,ఉల్లంపల్లి, చిగురుమామిడి, సీతా రాంపూర్, ముదిమాణిక్యం,ఇందుర్తి తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను,పలు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని పరామర్శించి,ధైర్యం చెప్పారు. చిన్నముల కనూర్ గ్రామానికి వెళ్తుండగా దారిలో వరి నాట్లు వేస్తున్న రైతులతో మంత్రి పొన్నం ముచ్చటించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ చేస్తుందని,ఇప్పటికే లక్ష లక్ష 50వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తయిందని వారికి వెల్లడించారు. ఇటీవల జరుగుతున్న రుణమాఫీపై రైతన్నలు మంత్రి పొన్నంతో సంతోషం వ్యక్తం చేశారు..ఒక వేళ రైతు రుణమాఫీ కానీ వారు ఎవరైనా ఉంటే మండల వ్యవసాయధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని రైతులకు సూచించారు.తమ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని,గతంలో పంట నష్టపోయిన వారికి ఎలాంటి నష్ట పరిహారం వచ్చేది కాదని తెలిపారు.వరి నాట్లు ఎలా జరుగుతున్నాయని,వ్యవసాయ పనులు జరుగుతున్న తీరు పై ఆరా బీసీ సంతోషం వ్యక్తం చేశారు.నాటు వేస్తూ మహిళ రైతులు పాడిన



పాటలను ఆసక్తిగా గమనించారు.ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.సమస్య పరిష్కారం పై అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పల్లె పొలాల్లో జరుగుతున్న వ్యవసాయ పనులను చూసి మంత్రి పొన్న ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఇచ్చిన మాట కట్టుబడి పని చేసే ప్రభుత్వంలో తాను ఉండటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముంత దశరథ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

### మేదరమట్ల వెంకటేశ్వరరావు

మునగాల ప్రతినిధి ఆగస్టు 03 (జన సముద్రం న్యూస్) కొక్కిరేణి గ్రామలో సిపిఎం నాయకులు ముంతా దశరథ మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వర్లు అన్నారు శనివారం కొక్కిరేణి గ్రామంలో అనా రోగ్యంతో మృతి చెందిన ముంతా దశరథ అంతిమ యాత్రలో పాల్గొని వారు మాట్లాడారు ముందుగా వారి పార్థిక దేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం మేదరమట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి అంకితమై పనిచేసిన గొప్ప కార్యకర్తని ఆయన కొనియాడారు గ్రామంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో దశరథ ఒక మిలిటెంట్ గా పాల్గొనే వాడని తెలిపారు ఎన్ని ఇబ్బందులు వచ్చినా సిపిఎం విధానాన్ని కట్టుబడి పనిచేసిన కార్యకర్తని ఆయన కొనియాడారు పేద రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ నీతిగా నిజాయితీగా సిపిఎం పార్టీ కోసం తుది శ్వాస వరకు పని చేశాడని వారు తెలిపారు యొక్క అంతిమయాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా సిపిఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు. మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచులు రావులపెంట బ్రహ్మం రేఖ లింగయ్య సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంబయ్య ములకలపల్లి సైదులు ఇంటూరి హుస్సేన్ ములకలపల్లి నాగరాజు. మామిడి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు



## ఆర్టికల్ 341 విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసమే ఎస్సీ ఎస్టీల వర్గీకరణ

### మాల మహానాడు జిల్లా నాయకులు బైరం నరసయ్య..

దామరచర్ల మండలం.ఆగస్టు 3.(జనసముద్రం న్యూస్): రాజకీయ ప్రయోజనాల కోసమే అన్నట్లుగా ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ ఉందని మాల మహానాడు జిల్లా నాయకులు బైరం నరసయ్య అన్నారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 1-8-2024 తారీకున ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని ఎస్సీ,ఎస్టీ ల రిజర్వేషన్లకు భంగం కలిగించేలా ఆర్టికల్ 341 కి విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసమే ఉండేలా తీర్పు ఉందని ఈ తీర్పు రాజ్యాంగం స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందన్నారు, న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆర్థిక ప్రతిపాదన ఎలా విడగొడతారని ప్రశ్నించారు,బిజెపి ప్రభుత్వం దేశంలోనే దళిత ఆదివాసి సమాజాన్ని అస్థిరపరిచే చర్యలకు పూనుకుందని దానిని దళిత ఆదివాసి సమాజంతో పాటు ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకోవాలని అన్నారు,ఈ నెల 8,9,10 వ తారీఖున ఢిల్లీలో నిరసన చేస్తామని అనంతరం దేశంలోని వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలను వివిధ సంఘాలను ఏకృతం చేసి పోరాడుతామని అన్నారు,రిజర్వేషన్లలో వర్గీకరణ మళ్ళీ సూక్ష్మ వర్గీకరణకు దారి తీస్తుందని తద్వారా రిజర్వేషన్లకు భంగం కలిగే ప్రమాదం ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో దామరచర్ల మాల మహానాడు నాయకులు,మాల కులస్తులు, మాల మహానాడు మండల అధ్యక్షులు పళ్ళ సుదర్శన్,బైరం భిక్షం,బైరం గురువ య్య,భైరం శ్యాంసుందర్,కూరపాటి ప్రభాకర్,బైరం దయానంద్,బైరం శ్రీను,పల్లా రాంప్రసాద్ ,బైరం శ్రీను,మాజీ వార్డు మెంబర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## వెంకిర్యాల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సన్నిధానంలో అన్న ప్రసాద వితరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మినారాయణ స్వామి సన్నిధానంలో ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ శనివారం తేదీ 03- 08- 2024 రోజున అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం వెంకిర్యాల గ్రామ వాస్తవ్యులు శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,కొనోజు ఉప్పల చారి,ధర్మకర్తలు చెరుకు బాలరాజుగౌడ్,ఇటుకల శంకరయ్య, పొన్న పాండు కోనోజు లక్ష్మినారాయణ,బూరుగుపల్లి చిన్న నరసింహ,చింతల సురేందర్ ,మారబోయిన పోచయ్య,చింతల భూపాల్ రెడ్డి,ఒట్టిపల్లి కుమార్,చెరుకు కుమార్,సోము రమేష్,నకిర్త అశోక్,పాల భాస్కర్ గాయపాక,అప్పరెడ్డి బలరాం రెడ్డి,ఉప్పల మల్లేష్,మద్ది లక్ష్మయ్య, నాశబోయిన ప్రసాద్,మెరుగు మల్లేష్,ముద్దగొని మల్లేష్,బత్తిని భానుచందర్ గౌడ్, కిరణ్, గణేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### పోలంపల్లి సుధాకర్ గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు



మునగాల ప్రతినిధి ఆగస్టు 03 (జనసముద్రం న్యూస్) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో బీసీలకు. కాంగ్రెస్ ప్రభుత్వం. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని. హామీ ఇచ్చారు. వారు బీసీల ఓట్లతో ఈరోజు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం. రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు. కాంగ్రెస్ పార్టీ. బీసీలకు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు చేతులు దులుపుకుంటే.బీసీ కుల సంఘ నాయకులు అందరూ కూడా తిరుగుబాటు చేయడం ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో బీసీలకు రిజర్వేషన్లు ఆశ చూపించి బీసీ ఓట్లు వేపించుకొని ఈరోజు ప్రభుత్వాన్ని పరి పాలిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న బీసీలు మీ కళ్ళకు కనబడడం లేదా బీసీలను చిన్నచూపు చూస్తున్న కొంతమంది అగ్రకులాల దొరల నాయకుల పతనం పడతామని ఆయన హెచ్చరించారు పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు కల్పిస్తామని కొన్ని వార్త పత్రికలో చూడడం జరుగుతుంది అదే నిజమైతే తెలంగాణ ఉద్యమం కూడా ముఖద్వారమైన నల్లగొండ జిల్లా కోదాడ ప్రాంతం నుంచే ఉద్యమం స్టార్ట్ అయింది ఈ ఉద్యమంలో బీసీ విద్యార్థులు ఎందరో ఆత్మబలిదానాలు చేయడం జరిగింది. బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచకుండా మొండికేస్తే. మాత్రం రాష్ట్రంలో బీసీలు అగ్నిగుండమయ్యే ప్రమాదం ఉందని అదేవిధంగా బీసీ ఉద్యమం కూడా ఈ ముఖద్వారమైన కోదాడ ప్రాంతం నుంచే మొదలవుతుందని హెచ్చరించారు.



## తల్లిపాల వారోత్సవాలను నిర్వహించిన ఐసీడీఎస్ అధికారులు

దామరచర్ల మండలం.ఆగస్టు 3.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు మరియు అన్నప్రాసన కార్యక్రమం ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు,ఐసిడిఎస్ సూపర్వైజర్ పి మాధవి మాట్లాడుతూ ముర్రుపాల యొక్క విశిష్టత గురించి వివరించి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏడవ నెల నుంచి అనుబంధ ఆహారం ఇవ్వాలని అన్నారు,రెండు సంవత్సరముల వరకు తల్లిపాలను కొనసాగించాలని తల్లిపాలు అమృతం లాంటివని గర్భిణీలకు బాలింతలకు సూచనలు చేశారు, అనంతరం తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు.ఇట్టి కార్యక్ర మంలో టీచర్లు జి పద్మావతి,పి పద్మ,కే సైదమ్మ,డి చైతన్య కుమారి,పి పుష్పలత, ఆయాలు పి అలివేలు,మేల్ హెల్త్ అసిస్టెంట్ అంజయ్య,ఏఎన్ఎం పి కోటేశ్వరి,ఆశా కార్యకర్తలు డి సుజాత,బి శ్రీలక్ష్మి మరియు గర్భిణీ మహిళలు,బాలింతలు పాల్గొన్నారు.

## కేంద్ర హెల్త్ వెల్ఫేర్ న్యూఢిల్లీలో లక్ష్మిదేవమ్మ కుటుంబం సభ్యులకు సన్మాన



జనసముద్రం పెబ్బేరు టౌన్ జూలై 04

పెబ్బేరు మండలం కంబాలాపురం గ్రామం న్యూస్ రెండు నెలల క్రితం ఆదివారం నాడు కంబాలాపురం నుంచి నాయినపల్లి మైసమ్మ (అవ్వ) దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుండగా దీచక్రంపై లక్ష్మిదేవమ్మ మరియు వల్ల భర్త రాముడు ఇద్దరు వస్తుండగా ఆర్టీసీ బస్సు తగిలి ప్రమాదం జరిగింది, ఇద్దరికీ గాయాలు అయ్యాయి, రాముడు చికిత్సనిమిత్తం కోలువడం జరిగింది, నిమ్స్ హాస్పటల్లో లక్ష్మిదేవమ్మ పది రోజులు చికిత్స పొంది తుది శ్వాశ వీడింది, లక్ష్మిదేవమ్మ అవయవాలను వృదగా కాకూడదు



అన్ని నిర్ణయించుకున్నారు, ఐదుగురికి పూర్ణజన్మానిస్తుంది తెలుసుకున్న లక్ష్మీదే వమ్మ కుటుంబసభ్యులు అవ యవాలు దానం లచేసేందుకు ముందు కొచ్చారు.రెండు కిడ్నీలు, కాలేయం, మరియు రెండు నేత్రాలను దానం చేశారు. అన్ని దానాల కంటే అవయవదానం ఎంతో గొప్పది. అవయవాలు అందుబాటులో లేక వేలాది మంది ప్రాణా లు కోల్పోతున్నారు కేంద్రహెల్త్ వెల్ఫేర్ న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో లక్ష్మీదేవమ్మ అవ యవ దానం చేసిన సందర్భంగా న్యూ ఢిల్లీలో కేంద్ర హెల్త్ వెల్ఫేర్ మంత్రి అయినా శ్రీమతి అనుప్రియ పాటిల్ చేతుల మీదుగా అవయవ దానం చేసిన లక్ష్మీదేవమ్మ తమ్ముడు బత్తుల సుభాష్ మరియు కుటుంబ సభ్యులకు సన్మానం చేసి ప్రశంసా పత్రం అందజేశారు



# దశదినకర్మలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్ని పాండు తండ్రి కొర్ని యాదయ్య దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ మరియు మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్,మాజీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.




# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

## ముచ్చర్ల సెక్టార్ సూపర్వైజర్. జి కృష్ణకుమారి.

కామేపల్లి జన సముద్రం ఆగస్టు 3: పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని కామేపల్లి మండలం ముచ్చర్ల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కృష్ణకుమారి అన్నారు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కొమ్మినేపల్లి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతల ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని. అంతేకాకుండా ఆరు నెలలు వచ్చే అంతవరకు తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలల నుంచి రెండు సంవత్సరముల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన రొమ్ము. గర్భాశయ క్యాన్సర్లకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి. అరుణ. లక్ష్మి. దుర్గా. ప్రమీల. సోందుబి. కవిత. ఆశాలు. గర్భిణీలు బాలింతలుతదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సంతోషకరం

## -తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం సంతోషదాయకమని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుతాడి సురేష్ అన్నారు. శనివారం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో వెనుకబడి నటువంటి మాదిగ మాదిగ ఉప కులాలకు ఈ తీర్పు వల్ల న్యాయం చేకూరుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు మాదిగ,మాదిగ ఉపకులాలు ఎల్లవేళల రుణపడి ఉంటాయన్నారు,ప్రభుత్వ పాలకులు ఎన్ని నిర్బంధాలు విధించిన ఎంత అణిచివేసిన,ఇంతటి కట్టడి చేసిన మొక్కవోని దీక్షతో వర్గీకరణ సాధించి పెట్టిన మందకృష్ణ నిజంగా అణగారిన వర్గాలకు దేవుడని అభివర్ణించారు, విద్యా ఉద్యోగ రాజకీయాల్లో ఇండస్ట్రీ,ఉపాధి లలో వెనుకబడిన మాదిగ, మాదిగ ఉపకులాలకు ఈ యొక్క తీర్పు వల్ల పూర్తి న్యాయం జరుగుతుందని కుతాడి సురేష్ ఆశాభవ వ్యక్తం చేశారు.అలాగే రానున్న రోజులలో ఎస్టీ వర్గీకరణ,ఎరుకల వర్గీకరణ పోరాటం కోసం ఎరుకల నాయకులు మేధావులు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



# రేపాల అంగన్వాడీ సెంటర్లో సామూహిక అన్నప్రాశన కార్యక్రమం

## - అంగన్వాడీ సెంటర్లో చిన్నారుల అన్నప్రాశన ...

## - కేంద్రంలో పోషక విలువల అవగాహన సదస్సు...

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ రావూరి శ్రీలత

మునగాల ప్రతినిధి ఆగస్టు 03 (జనసముద్రం న్యూస్)మునగాల మండల పరిధిలోని రేపాల అంగన్వాడి 1,2 సెంటర్లలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సామూహిక అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రావూరి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తల్లిపాల వలన బిడ్డకు న్యుమోనియా నీళ్ల విరోచనాలు, ఊబకాయం, మధుమేహం, ఎలర్జీ లాంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయని అన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి ముర్రు పాలు ఇవ్వడం మొదటి టీకా తో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, అంగన్వాడి టీచర్లు, రాజేశ్వరి, శ్రీలత పాల్గొన్నారు.

# గాదె రుక్మారెడ్డి హై స్కూల్ నందు షీ టీం, సైబర్ క్రైమ్, డయల్ 100 లపై అవగాహన సదస్సు"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 3 మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా శ్రీ అడిషనల్ ఎస్పీ చెన్నయ్య సార్ ఆధ్వర్యంలో ,గాదె రుక్మారెడ్డి హైస్కూల్, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ టౌన్ డిఎస్పి ఎన్. తిరుపతిరావు అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం నందు సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు షీ టీం ఎస్ ఐ సునంద మేడం మరియు భరోసా లాయర్ సాహిత్య మేడంగారు, మరియు షీ టీం స్టాప్ ఏ హెచ్ టి యు స్టాప్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు గాదరుక్మారెడ్డి హై స్కూల్ 450 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. సమస్య ఏదైనా ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు




వాట్సాప్ నెంబర్స్ 871 2656 935, 790 11 42 009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదె రుక్మారెడ్డి హై స్కూల్ కరస్పాండెంట్ రీనా మేడం రజిత హెచ్ఎం. కే .కృష్ణమూర్తి మరియు వారి అధ్యాపక సిబ్బంది, షీ టీం ఏఎస్ఐ ఆనందం మరియు షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ ఏ హెచ్ టి యు సిబ్బంది సుప్రజ, మరియు భరోసా భరోసా లాయర్ సాహిత్య మేడం, సైబర్ క్రైమ్ స్టాఫ్ రవీంద్ర చారి పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై పోలీస్ దాడులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 3 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావారాలపై ఈరోజు తెల్లవారుజామున నుండి దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు,గంజాయి,ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కలిపించిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు మరియు సిబ్బంది. ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 272 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 50 కేజీలు, 8330 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 29 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు మరియు సిబ్బంది కలిపి



124 మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు,గంజాయి, గుట్కా,బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 3పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మహబూబాబాద్ ,రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణ పేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు .నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని



అన్నారు. ఆర్వో ఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ ద్వారా లేదా మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్. అలివేలు, నరసింహరావు,వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రాంపూర్ లో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ ఆగస్టు 03:మాదిగల చిరకాల కోరికైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మాదిగ పల్లె నుండి మందకృష్ణ మాదిగ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ డప్పు వాయిద్యాలతో ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు , యువకులు , డప్పు కళాకారులు ర్యాలీగా బయలుదేరి గ్రామ కూడలి దగ్గర చేరుకొని నినాదాలతో సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాడుగుల ఓదెలు మాట్లాడుతూ మాదిగల ఆశాజ్యోతి మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం వల్ల మాదిగ జాతికి విజయం దక్కిందని జనాభా దామాషా ప్రకారం మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు రిజర్వేషన్లు దక్కాయని హర్షం వ్యక్తం చేశారు . బీసీ కులాల్లో ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఏవిధంగానైతే రిజర్వేషన్లు పంచుకుని ఐకమత్యంగా ఉన్నారో అదేవిధంగా ఎస్సీ లందరూ వర్గీకరణ ద్వారా రిజర్వేషన్లు పంచుకొని ఐకమత్యంగా మరింత అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. దళితులందరూ సమానంగా అభివృద్ధి చెందితేనే అంబేద్కర్ ఆశించిన కల నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ మాదిగ అమరులను స్మరించుకుంటూ పాటలు పాడారు . నాయకులందరూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచి పెట్టారు .ఈ



కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాశిరెడ్డి మహేందర్ రెడ్డి , ఎమ్మార్పీ ఎస్ నాయకులు మాడుగుల ఓదెలు, రామ్ సారయ్య, గౌడ సంఘం నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాదిగ , సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజం, ఎలబోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, వేల్పుల రత్నం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమల్ల శేఖర్, సీనియర్ కళాకారుడు రా%శీ% రాజేశ్వర్, ఆకునూరి అచ్యుత్, ఎర్ర లింగయ్య , నోముల సమ్మయ్య , మాతంగి అశోక్ ,మాడుగుల అరుణ్, రామ్ శ్రీనివాస్, బండ లింగయ్య ,ఎర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు వాహనదారులకు

## యువకులకు పలు అంశాలపై అవగాహన. ఎస్సై రాజ వర్ధన్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ 3

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారిపై ప్రజలకు ,వాహనదారులకు, యువకులకు ,పలు అంశాలపై అవగాహనకల్పించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ ,లేకపోవడం ట్రిపుల్ రైడింగ్ , మరియు సరియైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేసిన వారికి ట్రాఫిక్ రూల్స్ పై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులకు అవగాహన కార్యక్రమం కల్పించనైనది. జన్నారం మండల ఎస్సై రాజ వర్ధన్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలుఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదితర విషయలలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు,




# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

## నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్ జనసముద్రంన్యూస్ ఆగస్టు 03

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14,వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శంకుస్థాపన చేయడం జరిగినది అనంతరం వార్డు ప్రజలతో మాట్లాడుతూ వార్డుకి సంబంధించి మీకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేయడానికి ముందున్న అని చెప్పి గౌరవ చైర్మన్ గారు అన్నారు వార్డులో తిరుగుతూ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ శ్రీమతి సంధగల్ల విజయ సతీష్, పోలోజు శ్రీధర్ బాబు,నాయకులు తాడూరి పరమేష్, ఉష్కాగుల నాగరాజు,వర్కాల రవి తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు కు పాలభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో “ఎస్సీ వర్గీకరణ”కు అనుకులంగా సుప్రీం కోర్టులో తీర్పు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రోజున చంద్రబాబు నాయుడు ఫోటోకు పట్టణ పార్టీ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్త ఆద్వర్యంలో పాలబిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్,పార్లమెంట్ రైతు కమిటీ కార్యదర్శి నాయిని విద్యా సాగర్, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి మాటూరి ఆంజనేయులు,పార్లమెంట్ విద్యార్థి అద్యక్షుడు అరేపల్లి రాము,పట్టణ కార్యదర్శి సిరికొండ సైదులు,పట్టణ ఎస్సీ సెల్ అద్యక్షులు ఇటుకల స్వామి,పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ కోసం దేశంలోనే మొట్టమొదటి సారిగా కమిషన్ ఏర్పాటు చేశారు.అదేవిధంగా దేశంలోనే మొట్ట మొదటి సారి ఉమ్మడి రాష్ట్రంలోనే వర్గీకరణ చేసి మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబుకు దక్కుతుందని తెలిపారు.చంద్ర బాబు వేసిన కమిషన్,చేసిన చట్టం వల్లనే ఈ తీర్పు రావడానికి దోహదం చేసింది అని తెలిపారు.మంద కృష్ణమాదిగ పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.

## అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికైన మునగాలవాసి.



మునగాల ప్రతినిధి (తోకల సైదులు )ఆగస్ట్ 3 (జన సముద్రం న్యూస్) మునగాల మండల కేంద్రానికి చెందిన తంగెళ్ల లోకేష్ వృత్తిరీత్యా కోదాడలో జీవనోపాధి సాగిస్తున్నారు. తంగేళ్ల లోకేష్ మీనాక్షి దంపతులకు ఇద్దరు సంతానం. వీరిలో చిన్నవారైనా కుమార్తె తంగేళ్ల తులసిప్రియ ప్రాథమిక విద్యను మునగాలలో అభ్యసించగా 6 నుండి 10వ తరగతి వరకు కోదాడలో ఇంటర్మీడియట్ విజయవాడలో బీటెక్ హైదరాబాదు నగరంలోని కూకట్పల్లి జేఎన్టీయూలో ఎంటెక్ నిట్టు వరంగల్లో పూర్తి చేశారు. ఇటీవల వెలువడిన నోటిఫికేషన్లలో పరీక్ష రాసిన తులసిప్రియ అసిస్టెంట్ ఏఈగా ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అసిస్టెంట్ ఏఈగా ఎంపికైన తులసిప్రియను కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు అభినందించారు.




## ప్రైమరీ స్కూల్ పిల్లల ఆన్లైన్ తరగతుల కోసం ఎల్ఈడి టీవీ అందజేత. శ్రీరాముల గంగాధర్

జన్నారం జనసముద్రం న్యూస్ ఆగస్టు 3

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అక్క పెల్లి కూడా పాఠశాల లో విద్యార్థులకు ఆన్లైన్ తరగతుల కోసం విశ్వబ్రాహ్మణ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ మరియు సత్యనారాయణ హైదరాబాద్ వారిచే ఎల్ఈడి టీవీని అందజేశారు .శనివారం గంగాధర్ ఆ పాఠశాలకు వచ్చి హెచ్ఎం జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు, కరుణ, విద్యార్థిని ,విద్యార్థులకు ఎల్ఈడి టీవీ ని అందజేశారు.ఇటీవల ఎల్ఈడి టీవీ లను అందజేసిన దాతలకు ఎంఈఓ విజయ్ కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షులు కట్ట రాజమౌళి, పాఠశాల హెచ్ఎం జాజాల శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలిపారు.



## పోలవరం నియోజవర్గం టిడిపి ఇన్చార్జిగా నియమించండి మరింత బలంగా పార్టీని బలపరుస్తా

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి , ఆగస్టు 4: పోలవరం ఇన్చార్జిగా నియమిస్తే మరింత బలం చేకూరుస్తానని పద్దం వెంకటకృష్ణ ఆవేదన ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా అవకాశం ఇస్తే పదికి పది శాతం టిడిపి కార్యకర్తలను టిడిపి కార్యవర్గంలో ఉన్న సభ్యులను ఇప్పుడున్న వంటి అధికార వర్గాన్ని కూడా టిడిపి అధికార ప్రభుత్వం గురించి వివరించి మరింత బలాన్ని చేకూరుస్తానని ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని వారి పార్టీ ఆఫీస్ మంగళగిరిలో కలిసి వారికి బుకే ఇచ్చిపోలవరం లో ఉన్నటువంటి టిడిపి కార్యకర్తలు గురించి పార్టీ బలోపేతానికి సంబంధించిన విషయాలు తెలియజేయడమే కాకుండా వివరించడం జరిగింది ఈ కార్యం కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం ఏడు మండలాలకు ప్రతి కార్యకర్త ఎటువంటి సమస్యలు ఉన్నా సరే మాకు పర్సనల్ గా తెలియజేయండి ఏ సమస్య అయినా సరే మేము వచ్చి అక్కడ దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు

## ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాల కార్యక్రమం

### ఈ భూగోళంలో కల్తీ లేని వాటిలో.. “తల్లిపాలు ఒకటె”... బిడ్డలకు డబ్బా పాలు కన్నా... తల్లిపాలు మిన్న.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 3 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కోడూరు లోని హిమాన్సాహెబ్ స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రం నందు ఐసిడిఎస్ సిడిపిఓ మేడం గారు అయినా టి పి సౌభాగ్యమ సెక్టార్ సూపర్వైజర్ కే యశోద ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మేడం మాట్లాడుతూ గర్భవతులు మరియు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి మరియు బిడ్డకు ముర్రుపాలను పట్టించడం వలన కలిగే తల్లి బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగినది అనంతరం సిడిపిఓ మేడం అయిన టీవీ సౌభాగ్యమ్మ మరియు సూపర్వైజర్ ఆధ్వర్యంలో గర్భవతులు బాలింతలు ప్రజలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో రైల్వే కోడూరు ఐసిడిఎస్ సిడిపిఓ మేడం గారు అయినా టీపీ సౌభాగ్యమ్మ సూపర్వైజర్ కే యశోద మరియు అంగన్వాడీ కార్యకర్తలు అయినా ఎస్ లీలా జ్యోతి అండ్ మునిరత్న ఈ శిరీష పాల్గొనడం జరిగినది..




## పశు వైద్యశాలను సందర్శించిన ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### -రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పుట్టిన లేత దూడల ప్రదర్శన శెట్టిగుంట పంచాయితీ లో జరగడం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 3 జనసముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం, శెట్టిగుంట పంచాయతీ లో పశువైద్యశాలను సందర్శించి, రాష్ట్రీయ గోకుల్ మిషన్ %ూదీఖ్రా ూూూ% ఆధ్వర్యంలో, లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి , రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, అనంతరం ముక్కా రూపానంద రెడ్డి గారు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు మాట్లాడుతూ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన పిండం మార్పిడి విధానం ద్వారా దేశంలోనే ప్రకృతిమంగా పుంగనూరు దూడ మొదటగా మన రాష్ట్రంలోనే జన్మించడం జరిగింది , ఇది మన రైల్వే కోడూర్ నియోజకవర్గంలోనీ శెట్టిగుంట లో జరగడం ఆనందాయకంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ.పీ ఎల్ డి ఎ,డాక్టర్ శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా డి ఎ హెచ్ ఓ డాక్టర్ గుణశేఖర్ , ఈవో డి ఎల్ డి ఏ తిరుపతి డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఈవో డి ఎల్ డి ఏ కడప డాక్టర్ రమేష్ , ఏడి డీఎల్ ఏడి డాక్టర్ రాజశేఖర్, డిడి రాజంపేట డాక్టర్ విజయభాస్కరరావు, డిడి రాయచోటి డాక్టర్ మాలకొండయ్య , ఏడి కోడూర్ డాక్టర్ సురేష్ రాజు, సెట్టిగుంట పశువైద్యశాల అధికారి వై ప్రతాప్, మరియు వెటర్నరీ డాక్టర్స్, మరియు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్యాలయంలో జరిగిన డ్వాక్రా సంఘాలు, ఆర్ పీ ల సమావేశం పాల్గొన్న టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఆగష్టు 3, పల్నాడు జిల్లా, మాచర్ల.మాచర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా సంఘాలు, లతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేస్తోందని, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేసిన వ్యక్తి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలానే కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు సుబ్బారావు, రాజశేఖర్, అంజలి తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 560.10 అడుగులు

జనసముద్రంన్యూస్, ఆగష్టు 3, పల్నాడు జిల్లా, విజయపురి సౌత్.

శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కి నీటి ప్రవాహం కొనసాగుతోంది. శని వారం నాటికి జలాశయం నీటిమట్టం 560.10 అడుగులు గా ఉన్నది. శ్రీశైలం జలాశయం నుండి ఇన్ ఫ్లో గా 3.67,963 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయం కి వచ్చి చేరుతుంది. సాగర్ జలాశయం నుండి 35,617 క్యూసెక్కుల నీరు ఔట్ ఫ్లో ఉంది. ప్రస్తుతం నాగార్జున సాగర్ జలాశయం కెపాసిటీ 233,1044 టీఎంసీలు.



## విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను విద్యుత్ అధికారి దృష్టి కి తీసుకెళ్ళిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఆగష్టు 3, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆజాద్ నగర్ ఎరుకల కాలనీ లో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులపై పట్టణ టిడిపి నాయకులు ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ సందర్భంగా మాచర్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ లో విద్యుత్ అధికారి రామయ్యను కలసి సమస్యను వివరించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణ శివారు కాలనీ కాబట్టి తక్షణమే విద్యుత్ స్తంభాలు లాగి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం మాచర్ల డివిజన్ ప్రెసిడెంట్ షేక్ జానీ భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా నరసింహారావు తదితరులు ఉన్నారు.




## ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాల కార్యక్రమం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 03,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం (సెంటర్ నెంబర్ – 20) నందు సిడిపిఓయు.ఎన్.స్వర్ణకుమారి, సూపర్వైజర్ ఏ. నయోమికుమారి , జి రాణి, ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మేడం మాట్లాడుతూ గర్భవతులు మరియు బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యతను గురించిఈ భూగోళంలో కల్తీ లేని వాటిలో తల్లిపాలు ఒకటే బిడ్డలకు డబ్బా పాలు కన్నా తల్లిపాలు మిన్న అని అన్నారు మరియు బిడ్డకు ముర్రుపాలను పట్టించడం వలన కలిగే తల్లి బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగినది, అనంతరం సిడిపిఓ మరియు సూపర్వైజర్ ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతాలు , చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు , ప్రజలు మరియు అంగన్వాడీ టీచర్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.





## కూటమి ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలం వరద ముంపు బాధితులకు దుస్తులు పంపిణీ

జనసముద్రం న్యూస్ పోలవరంప్రతినిధి జనసేన ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి గడ్డమానుగు రవికుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లో జనసేన టిడిపి నాయకులు, కమ్మరగూడెం అల్లూరి నగర్ గ్రామాల్లో గిరిజనులకు చిన్నారులకు వృద్ధులకు దుప్పట్లు దుస్తులు సుమారు 250 మందికి అందజేశారు దీంతోపాటు గ్రామంలో పారిశుధ్యం చర్యలు చేపట్టే ఇంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకునేందుకు అధికారులతో మాట్లాడినట్లు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్ తెలిపారు. ఏ బి కే ఎస్ అఖిలభారత కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ సూరే శ్రీనివాస రావు, మండల అధ్యక్షులు వీరభత్తుల ధనంజయ, వేలేరుపాడు మండలం జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ టిడిపి జనసేన నాయకులు సంజయ్ అశోక్, పారేపల్లి స్వామి కొట్టే తులసీరామ్ సూర్య క్రాంతి తొమ్మిదేళ్ల శ్రీనివాస్. కొట్టే లక్ష్మణరావు మంగి శెట్టి గూడెం టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# బలిజ సేన... రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శిగా "పసుపులేటి జై చంద్ర ను" ఏకగ్రీవంగా ఎన్నుకోవడం...

**ఎల్లప్పుడూ బలిసి సేన సంఘ సంస్థకు... ఎప్పుడు తోడ్పడి ఉంటానని, సేవ చేస్తూ ఉంటానని చెప్పుకొచ్చాడు...**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ ఆగస్టు 3 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణంలో నివాసముఉండు "పసుపులేటి జై చంద్రను" కాపు, బలిజ తెగల, వంటరి, మన్నూరు, కాపు, తూర్పు కాపు, సంక్షేమ సంఘం, రైల్వే కోడూరు నియోజకవర్గ బలిజ సేన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం జరిగినది..

నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని ఇచ్చినా నా వర్గం వారికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను అంటూ తెలియజేయడమైనది.. మరియు బలిజ సేన వ్యవస్థాపక అధ్యక్షుడిచే ఆర్కాట్ ప్రసాద్. రాష్ట్ర కార్యదర్శి అనంతరాయలు,, నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవి.. వారికి కృతజ్ఞతలుతొ, ధన్యవాదాలు తెలుపుకోవడం జరుగుతున్నదని పసుపులేటి జయచంద్ర వారు తెలియజేయడమైనది..

## నేడు "శాకాంబరీ దేవి అవతారం" లో దర్శనం ఇవ్వనున్న అడిగొప్పల శ్రీ లక్ష్మి అమ్మవారు



జనసముద్రంన్యూస్, ఆగష్టు 3,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.
పల్నాటి భక్తుల ఇలవేల్పు అడిగొప్పల శ్రీ లక్ష్మి అమ్మవారు 4.8.2024 అనగా ఆదివారం శాకాంబరీ దేవి అవతారం లో భక్తులకు దర్శనమివ్వనుంది. కావున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకొని తరించగలరని ఆలయ కమిటి వారు తెలిపారు.

## రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సందర్శించిన... టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి

**డిగ్రీ కాలేజీని డెవలప్ చేయండి...!! అంటూ టిడిపి ఇన్చార్జికి వినత పత్రాన్ని అందజేసిన విద్యార్థులు**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్
రిపోర్టర్ ఆగస్టు 3 జనసముద్రం న్యూస్,
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగు దేశం ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి.ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో
కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్దులు ఘనంగా స్వాగతం కళాశాల లోని సరస్వతీ దేవి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల స్టితి గతులను సమస్యలను ఇన్చార్జి గార్కి వివరించినారు. విద్యార్దులు కళాశాల లో కావాల్సిన అవసరాలను తెలియజేస్తూ వినతి పత్రం ఇన్చార్జి గారికి అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి మరియు కళాశాల లో వున్న సమస్యలను పరిష్కరించి నా వంతు కృషి చేస్తానన్నారు...
ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్దులు కె.బుడుగుంటపల్లి పెద్దలు శ్రీ సుబ్బరామిరెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నవజాత శిశువులకు తల్లిపాలే అమృతం. ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివలక్ష్మి.





జనసముద్రం న్యూస్,ఆగస్టు 3 పుల్లల చెరువు.
నవజాత శిశువులకు తల్లిపాలు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపరువైజర్ శివలక్ష్మి అన్నారు.
ప్రపంచ తల్లిపాలవారోత్సవాల సందర్భంగా ఐటివరం సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపరవైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ, తల్లిపాల ప్రత్యేకత,ప్రయోజనాలు గురించి ప్రజలకు తెలియజేయడానికి ఏటా ఆగస్టు 1నుండి 7 వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకొంటున్నట్లు ఆమె తెలిపారు.నవజాత శిశువులకు తల్లిపాలే అమృతం తో సమానమని,ఆ పాలలో బిడ్డకు సరిపడే పోషకాలు, వ్యాధి నిరోధకత ఉంటాయన్నారు. పిల్లల శారీరక, సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. శిశువు పుట్టిన అరగంట నుంచి గంటలోపు మొదటిసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు.మొదటి మూడు రోజులు బిడ్డకు కొలిస్ట్రం ఇవ్వాలన్నారు.మొదట వచ్చే పసుపు కొలిస్ట్రం శిశువుకు తొలి టీకాగా పనిచేస్తుందన్నారు. కొలిస్ట్రం లో పోషకాలు పుష్కలంగా ఉంతాయని ఆమె అన్నారు. భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుందన్నారు. శిశువు పొట్టను శుభ్రం గా ఉంచుతుందన్నారు. ఆరు నెలలవయస్సువరకుతల్లిపాలుమాత్రమే తాగించాలన్నారు. ఆరు నెలలు వయస్సు తర్వాత తల్లిపాలతో పాటు కాంప్లిమెంటరీవీనింగ్,సాఫ్ట్ఫుడ్ ను ప్రారంభించాలన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు తర్వాత కూడా తల్లిపాలను తాగించాలన్నారు
.ఇది పిల్లల మేధస్సు స్థాయిని పెంచుతుందన్నారు. సరిగ్గా తల్లిపాలు పడితే త్వరగా గర్భం దాల్చదని తెలిపారు. ఇది సహజ కుటుంబ నియంత్రణ లాంటిదని ఆమె వివరించారు.రొమ్ము,గర్భాశయ క్యాన్సర్లు రావని ఆమె అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్పీహెచ్. విజయధాత్రి, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, అంగన్వాడీ కార్యకర్తలు చైతన్య,మల్లేశ్వరి, లలిత కుమారి, నాగలక్ష్మి,కృష్ణకుమారి, లాలీ బాయ్,, సచివాలయ సిబ్బంది ఈశ్వర్ నాయక్, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## సీయవరం పంచాయతీల.. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

**తల్లి ముర్రిపాలు ప్రాముఖ్యతను బాలింతలకు తెలియజేయడం జరిగినది...**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్
ఆగస్టు 3 జనసముద్రం న్యూస్
కోడూరు మండలంలోని కోడూరు సెక్టార్ మరియు చివరం సెక్టార్లలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు ఐసిడిఎస్ టిడిపివో మేడం గారు అయినా టి పి సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది...
ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ ముర్రుపాల ప్రాముఖ్యతను గురించి బిడ్డకు తల్లిపాలను పట్టించడం వలన తల్లి బిడ్డకు కలిగే లాభాల గురించి గర్భవతులకు బాలింతలకు మరియు వారి యొక్క బంధువులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి ఓ మేడం టి పి సౌభాగ్యమా సూపర్వైజర్ కే యశోద మరియు అంగన్వాడి కార్యకర్తలు అయినా లీలా జ్యోతి మునిరత్న శిరీష శోభ ప్రసన్న సువార్తమ్మ వసంత శ్రీదేవి లావణ్య కళావతి అరుణ లక్ష్మీదేవి మరియు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగినది తదనంతరం ర్యాలీ కూడా నిర్వహించడం జరిగినది...

# జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఆకలి కేకలు తీర్చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





జీలుగుమిల్లి (జనసముద్రం న్యూస్
పోలవరం ప్రతినిధి )
ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లో జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అంటే విద్య ఒకటే ప్రామాణికమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు శనివారం జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా పాఠ్యపుస్తకాల ను విద్యార్థులకు పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులు బహు దూరం నుండి కాలేజీకి వచ్చి వెళ్లడం వల్ల చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని మండల కేంద్రంలో హాస్టల్ వసతి లేక పలు సమస్యలు పడుతున్నామని మాకు హాస్టల్ వసతి కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే స్పందించి నేటి నుండి హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కాలేజీ సిబ్బంది విద్యార్థులకు ఆటలు ఆడడానికితగినన్నిసదుపాయాలులేకఅల్లాడుతున్నరని శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు తన సొంత ఖర్చులతో ఆట సామాగ్రిని త్వరగాతినఅందిస్తానని వాగ్దానం చేశారు గత ప్రభుత్వంలో కోట్ల రూపాయల తో పనులు మొదలుపెట్టి వదిలివేసిన స్పోర్ట్స్ కట్టడాన్ని త్వరలో పూర్తి చేసేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు పూర్వ విద్యార్థులు విప్పర్తి అఖిల,,మడకం సాయి ,ఎం పవన్ కిషోర్ ,శ్రీగల వెంకటలక్ష్మి వీరి వలె మీరు కూడా జిల్లా, రాష్ట్రాల్లో, ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సాయి మధు సాయి షార్ట్ రాతి, చట్రత్తి ప్రసాదు, కాలేజీ ప్రిన్సిపాల్ బొరగం సతీష్, డి ఈ ప్రసన్నకుమార్, సి బి రాజేష్ కుమార్, బి బంగారు బాబు ,వి ఆంజనేయులు, కళాశాల సిబ్బంది.ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అధిక మొత్తంలో పాల్గొన్నారు

# సహార్ ఇండియా బాధితులకు, ఏజెంట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



జనసముద్రం న్యూస్.పాచిపెంటమండలం.
తేదీ : 3 ఆగస్టు 2024.
సహారా ఇండియా లో దాచుకున్న డబ్బులను వెంటనే పంపిణీ చేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని పాచిపెంట మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు చేపట్టడం జరిగింది.సహారా ఇండియా ఏజెంటు అడ్డగూడూరి రాంబాబు ఆధ్వర్యంలో ఏజెంట్లు మరియు లబ్ధిదారులు తో నిరసన ర్యాలీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెండున్నర కోట్ల మంది బాధితులు సహారా ఇండియా లో దాచుకున్న డబ్బులను ఎన్నో ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నాయకత్వంలో గత సంవత్సరం క్రిందట పంపిణీ చేస్తామని,దశలవారీగాపంపిణీచేసిలబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయడం లేదు.దీని కారణంగా పేదలు తీవ్రమైనటువంటి కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది ఏజెంట్లు డబ్బులు వస్తాయి అని ఆశతో అప్పులు చేసి కొంతమంది పేదలకు డబ్బులు చెల్లించిన పరిస్థితి కూడా ఉందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి లబ్ధిదారులందరికీ డబ్బులు పంపిణీ చేసి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. గత నెల కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేయడం జరిగిందని కలెక్టర్ కూడా స్పందించి డబ్బులు పంపిణీ చేసేందుకు అన్ని విధాలా లబ్ధిదారులను ఆదుకుంటామని చెప్పినా నేటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన డబ్బులు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు పల్లి పోలిరాజు,పి సత్యనారాయణ,ఎం నాగేశ్వరరావు పంతులు వీరితోపాటు రైతు సంఘం మండల అధ్యక్షులు మాదిరెడ్డి తిరుపతి నాయుడు, బోర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం





రైల్వే కోడూర్, జన సముద్రం న్యూస్, ఆగస్టు 03.
ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కవారిపల్లి క్రాస్ నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో కాశీ నగరం అప్పారావు సర్కిల్ లో ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఈరోజు అనగ 3-8-2024 గొప్ప అన్నదానం జరిపించారు.అలాగే వారు ప్రతి నెల క్రమం తప్పకుండా నెలలో మూడు రోజులు గత మూడు సంవత్సరాలుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు మూడు పూటలా చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి చేతుల మీదగా అన్నదానం జరిపిస్తున్నారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందమునకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఇలాగేఎవరైనాకులమతాలకు పార్టీలకు ప్రాంతాలకు అతీతముగా అన్నదానం దరిపించవలసిన వారు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.
9703105755,9014184279,9030068619 , 9440883384.

# కాకాని వెంకట రత్నం జయంతి సందర్భంగా గ్రంథాలయానికి ఏసీ బహుకరణ





03-07-2024: జనసముద్రం న్యూస్
విజయవాడ ప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ
ఈరోజు బందర్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం గారి 124వ జయంతి సందర్భంగా వారి మనవడు శ్రీ కాకాని తరుణ్ గారు తాతగారి యొక్క విశిష్ట సేవలు వాటి గుర్తుగాఠాగూర్గ్రంథాలయంకిఏసీ బహుకరించారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పేద విద్యార్థులకు ఎంతో సేవ చేయొచ్చు అని ఆ విదంగా , నలుగురికి సహాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ గ్రంథాలయానికి ఒక ఏసీ ని కూడా బహుమతిగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ నేలపూడి చిరంజీవి గారు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషనర్ ప్రెసిడెంట్ మరియు జడ్జిగారు మరియు మరొక ముఖ్య అతిథి శ్రీ అక్కి పెద్ది వెంకటరమణ గారు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషనర్ కమిషన్ మెంబర్ మరియు జడ్జి గారు మరియు స్థానిక బీజేవైఎం నాయకులు శ్రీ నవీన్ గారు శ్రీ భాను గారు పాల్గొన్నారు 25 సంవత్సరాల క్రితం ఠాగూర్ గ్రంథాలయంలో చదువుకోటానికి వచ్చినప్పుడు సామాన్య పరిస్థితులు ఉండేవని ఇప్పుడు ఎంత అభివృద్ధితో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతూ పేద విద్యార్థులు అందరూ కూడా ఉన్నత స్థాయికి చేరటానికి గ్రంథాలయ సంస్థ మరియు సిబ్బంది ఎంతో కృషి చేయుచున్నారని దానిని మీరు అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని కోరారు నేలపూడి చిరంజీవి గారు మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ను కూడా శ్రద్ధగా చదివితే మంచి మార్కులు పొంది కాంపిటేటివ్ పరీక్షలలో విజయవంతం అవుతారని కోరారు
ఈ యొక్క గ్రంథాలయం ఎంత అధునాతన అధునాతనంగా తయారయ్యి పేద విద్యార్థులు ఎంతో మందికి ఉపయోగపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం గారి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు శ్రీ కాకాని తరుణ్ గారు మాట్లాడుతూ మా తాత గారి పేరు మీద ఏర్పడిన ఈ గ్రంథాలయంలో రమాదేవి గారు ఏసీలు కావాలని అడిగారని ప్రస్తుతం ఒక ఏసీ ని బహుకరిస్తున్నామని తరువాత ఇంకా కావలసిన ఫర్నిచర్ ను కూడా సహాయం చేయగలమని శ్రీ వెంకటరత్నం గారి పేరుతో ఉన్నటువంటి గ్రంథాలయంఎంతోమందికిఉపయోగపడుతున్నందు కు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ గ్రంథాలయం సిబ్బంది మరియు అధికారులు నిస్వార్థంగా సేవ చేస్తున్నందుకుప్రత్యేకఅభినందనలుతెలియజేస్తున్నా మని తెలియజేశారు. ఏసీని బహుమతిగా ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు ఠాగూర్ గ్రంథాల అధికారిని శ్రీమతి కే రమాదేవి గారి తెలియజేశారు.
ఈకార్యక్రమంలో విద్యార్దులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం:

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 3

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం నేడు వీరభవన్ స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిందన్నారు. గత మున్సిపల్ చట్టాన్ని మార్చేసి కొత్త మున్సిపల్ చట్టం 2019 ని తీసుకువచ్చి మున్సిపల్ పాలకవర్గ హక్కులను హరించే విధంగా చేసిందన్నారు, ప్రగతి భవన్ కలెక్టర్ల భవన్ ల గుప్పిట్లో ఉంచుకునే విధంగా మున్సిపాలిటీ హక్కులు ను నిధులను విధులను అన్నింటిని కెసిఆర్ తన గుప్పెట్లో పెట్టుకొని పరిపాలన కొనసాగించాడన్నారు.

. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల హక్కులను కాలరాస్తూ గత 10 ఏళ్ల




పాలనఅంతా అభివృద్ధి శూన్యం తో నడిచిందన్నారు. ఎన్నికల ముందు 50 కోట్లు నిధులు ఇస్తామని కాగితాలు ఇచ్చి నిధులు ఇవ్వలేదన్నారు మానుకోట జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉందన్నారు. ముఖ్యంగా మానుకోట మున్సిపాలిటీకి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అన్నారు నాటి ప్రజా ప్రతినిధులు ఎంపీ లు ఎమ్మెల్యేలు మున్సిపాలిటీలకు నిధులు తేవడంలో విఫలమై ఓడిపోయారన్నారు.

మానుకోట మున్సిపాలిటీ 36 వార్డుల్లో అభివృద్ధి లేదని అంతర్గత సిసి రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీలు లేక ప్రజలు విలీన గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రానున్న కాలంలో మున్సిపాలిటీ నెలకొన్న సమస్యలపై సిపిఐ ఉద్యమిస్తుందన్నారు.. కేరళ వరదల బాధితుల్ని ఆదుకోవాలని మానుకోట జిల్లా ప్రజలందరూ పార్టీ శ్రేణులు మరియు అన్ని వర్గాల ప్రజలు చేయూతనందించాలని కోరారు.. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి,, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి నర్రా శ్రావణ్ వెలుగు శ్రావణ్ మాలోతు రవీందర్ వంకాయలపాటి చిరంజీవి నాగేల్లి యాకమ్మ తోట రాజకుమారి, ఎర్రోజు పద్మ గాదం శ్యాంప్రసాద్ కీసర ప్రవీణ్ రెడ్డి కూరాకుల పాల్ నాంచారి దాసు విజయ మంద శ్రీను నునావతు బాలు మైస శ్రీనివాస్ సింగ్ శ్రీనివాస్ ఉప్పలయ్య లాలు మల్లికార్జున్ బోళ్ల భద్రయ్య మల్లయ్య గొల్ల గోపి కిషోర్ రాము శంకర్ దిడ్డి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# 6గ్యారంటీల అమలుకై దశలవారి ఆందోళనలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 3

మహబూబాబాద్ జిల్లా టౌన్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ తో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ దశల వారి ఆందోళనకు పిలుపునిచ్చిందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాప్రందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలు నేడు విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ముఖ్యమైన 6 గ్యారంటీ లా అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహి స్తుందని అన్నారు. పార్టీ ఫిరాయింపుల కోసం గత పాలకులపై తీవ్ర విమర్శలు చేయడం కోసం కాలాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా గత 12 సంవత్సరాలుగా రేషన్ కార్డులు



లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దాని ఆధారంగా రావలసిన సంక్షేమ సబ్సిడీలను కోల్పోతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన నూతన రేషన్ కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఉన్నవారికి పది లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్రూమ్స్ పేరుతో ప్రజలను ఊరించి చివరికి తీవ్ర నిరుత్సాహానికి గురి చేసిందని నేటి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతు రుణమాఫీ లో అనేక లోపాలు ఉండి రెండు విడతలలో కూడా అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పెట్టుబడి సహాయం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మీ డిమాండ్ల పరిష్కారానికి ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి ఆగస్టు 21న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని దీనిలో ఆయా వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య పి వై ఎల్ నాయకులు సురేందర్ రెడ్డి మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రత్మక మైన తీర్పు

## ఈ తీర్పు సామాజిక న్యాయాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టింది:కూరపాటి సునీల్ మాదిగ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 03,

30ఏళ్లఉద్యమాన్నినిలబెట్టుకుంటూవచ్చినమందకృష్ణ మాదిగారి సంకల్పా బలాన్ని మరువలేము,

అధర్మంపై 30 సంవత్సరాల నాయబద్ధమైనటువంటి పోరాటం గెలిచిందనీ కూరపాటి సునీల్ అన్నారు,

మధిరమండలపరిధిలో ఎమ్మార్పీఎస్ సమావేశంలో పత్రిక ప్రకటనలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు చరిత్రత్మకమైనది అని ఈ తీర్పు సామాజిక న్యాయానికి రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమని 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రయాణం అంతిమవిజయం మందకృష్ణ మాదిగ గారి సంకల్ప బలానికి నిదర్శనమని 30 సంవత్సరాల పోరాటంలో త్యాగాలు అవమానాలు నిందలు భరిస్తూ అంతిమ



విజయం చేకూర్చిన మందకృష్ణ మాదిగ గారు మాదిగల దైవం అని అధర్మంపై 30 సంవత్సరాల న్యాయమైన ఉద్యమం గెలిచిందని ఈ ఉద్యమం లో అమరుల త్యాగం మరువని యావత్తు మాదిగ జాతి గర్వంగా తలెత్తుకుని నడిచే స్థాయి కృష్ణ మాదిగ గారి ద్వారా వచ్చిందని ఈ 30 సంవత్సరాల ఉద్యమంలో మధిర నియోజకవర్గ కేంద్రంగా ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకులు కనకపుడి శ్రీను మాదిగ గారు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయవరపు దేవదాసు మాదిగ, ఆశీర్వాదం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండూరి రాజేష్ మాదిగ, ఎంఎంఎస్ఎఫ్, స్టూడెంట్ యూనియన్ మధిర మండల అధ్యక్షుడు వేల్పులపవన్కళ్యాణ్మాదిగ,కంటపూడి వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్నాయకులుతదితరులుపాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు. సత్యనారాయణ డిమాండ్.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఆగస్ట్ 03

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు. సత్యనారాయణ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం అరౌండ్ టేబుల్ సమావేశం కామేపల్లి మండల కేంద్రంలోని సిపిఎంపార్టీకార్యాలయంలో కిన్నెర. రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సమాసానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెరుగు. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళకు నెలకు 2500 ఇవ్వాలని వ్యవసాయ కూలీల సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సన్న బియ్యం అందించాలని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని కాయలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఎస్సీ ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని నెలవారి పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఉపాధి హామీ పనులు సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని బెల్టు షాపులు రద్దు చేయాలని బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి బిడ్డకు ఆర్థిక సహాయం అందించాలని కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలని చట్టం అమలు కోసం అన్ని




స్థాయిలో అధికారులు వ్యవసాయ కూలీలతో కార్మికుల పరిధినిధులతో చట్టబద్ధత కమిటీలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనిలో సంవత్సరానికి ?200 రోజులు పని కల్పిస్తూ రోజు కూలి నా 5 600 రూపాయలు ఇవ్వాలని ప్రమాదంలో ఇతర కారణాలతో మరణించిన గాయపడిన కూలీలకు ఎక్స్గ్రేస్య పది లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా.వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండబోయిన.నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి. కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధాత్ శ్రీను సిఐటియు మండల అధ్యక్షులు నరాటి నాగేశ్వరావు ఒరేయ్ సంగం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ,మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి రాకేష్ సిపిఐ నాయకులు సతాకోటి సత్య నారాయణ ప్రభాకర్ నాగేంద్రబాబు ప్రసాద్ హుసేన్ టిఆర్ ఎస్ మండల నాయకులు కొనకంచి.శంకర్ భూక్యా.శ్రీనివాస్, మంగిలాల్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# .ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

జనసముద్రం న్యూస్, ఆగస్టు 03,

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలంలోని అంగన్వాడి (కేంద్రం సెంటర్ నెంబర్ -58)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు జంగారెడ్డిగూడెం పరిధిలోని మూడవరోజు కార్యక్రమం నిర్వహించడం అయినది,

ఈ కార్యక్రమంలో సిడిపిఓపి బ్యూలా అధ్యక్షతన నిర్వహించబడినది, ఇందులో భాగంగా గర్భవతులకు ప్రసవానంతరం గంటలోపు వచ్చే ముర్రుపాలు ఆవశ్యకతను గురించి తెలియజేసి బిడ్డ పుట్టిన వెంటనే మురిపాలు పట్టినట్లయితే బిడ్డకి తల్లిగా మొదటి టీకా మరియు జీవితకాలము కావలసిన వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉంటారని అదేవిధంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఆహారంగా ఇవ్వాలని తల్లులు బిడ్డలకు పాలిచ్చు సమయంలో రొమ్ము నుండి పాలు పూర్తిగా ఖాళీ అయ్యేవరకు బిడ్డకు పాలు ఇచ్చినట్లయితే మొదటి పాలలో నీటి శాతం ఉండి దాహం తీరుస్తుందని తర్వాత వచ్చే పాలలో ప్రోటీన్ బిడ్డ ఎదుగుదలకు కావలసిన శక్తి జనకాలు లభిస్తాయని కాబట్టి ప్రతి తల్లి




బిడ్డలు వయస్సుకు తగ్గ బరువు వయస్సుకు తగ్గ ఎత్తు కలిగి ఉంటారని ఆరు నెలలు నిండిన వెంటనే అన్న ప్రశ్నచేసిఅదనంగాఆహారంఅందించాలనిదానితోపాటుపాలు కొనసాగించాలని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు వరలక్ష్మి , ఝాన్సీ , కృష్ణకుమారి , సుబ్బాయమ్మ మరియుసహాయకురాలుషేక్.లక్ష్మిఆరోగ్యసిబ్బంది మరి ముఖ్యంగాతల్లులుహాజరైనారనితెలియజేసుకుంటున్నాము

# బీబీనగర్ పెద్ద చెరువులో మృతదేహం లభ్యం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గుర్తుతెలియని మృతదేహం శనివారం ఉదయం లభ్యమైంది.పోలీసులు చెరువు వద్దకు చేరుకొని మృతదేహాన్నిబయటకు తీశారు.

మృతుడు హైదరాబాదులోని వారసిగూడకు చెందిన సాయికుమార్ గా పోలీసులు గుర్తించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# మున్సిపాలిటీ నందు గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు. బుజ్జి వెంకన్న



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రంన్యూస్,ఆగస్టు3

మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలో మున్సిపాలిటీ

పరిధిలోని ఏటిగడ్డ తండా నందు1967వసంవత్సరంలో నిర్మించిన పిల్టార్ హౌస్ పంపింగ్ ను ఆనాటి శాసన సభ్యులు, సర్పంచ్లు శంకుస్థాపన చేసి మానుకోట గ్రామ పంచాయతీకి నీళ్లు అందించారు. కానీ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ అయింది, ఇప్పుడు కొత్తగా జిల్లా అయి 8 సంవత్సరాలు గడుస్తున్నా, ఏరిగడ్డ తండా నందు ఉన్న పిల్లర్ హౌస్ ను రిపేర్లు చేసుకుంటూ వాటిని వాడుతున్నారు. ఆరు దశాబ్దాలు గడుస్తున్న సరిగ్గా వాటిని రిపేర్ చేస్తున్నారే తప్ప కొత్తవి బిగించలేకపోతున్నారు. మొత్తం మోటర్లు నాలుగు ఉంటే, వాటిలో ఒకటి మాత్రమే పనిచేస్తుంది. మిగతామూడు మోటర్లు రిపేర్ ఉండడంతో మున్సిపాలిటీ ప్రజలకు నీరు అందక అవస్థలు పడుతున్నారు. అనుభవ లేని వారితో నడిపించుకుంటూ, బడ్జెట్ కేటాయించిన వృధాఖర్చులుచేసుకుంటూ,మున్సిపాలిటీకికన్నంవేస్తున్నారు .ఆపరేటర్లు ఇద్దరు ఉన్న ఒక్కరికి కూడా శిక్షణ ఇవ్వకుండా, వారిని డ్యూటీలో పెట్టుకోవడం, అనుభవ లేని వారితోనే నడిపించుకుంటూ ఉంటే ఇలాగే మోటార్లు ఖాళీ బూడిద అవుతుంటాయి. మానుకోట మున్సిపాలిటీ నందు రోడ్ల వెంబడి మిషన్ భగీరథ పైపులు పగిలి నీళు వృధాగా పోతున్న కానీ పట్టించుకోని అధికారులు, ఈ మధ్యకాలంలో గుముదూరు పరిధిలో మూడు చోట్ల లీకేజీ అయినా వారాలు అవుతున్న పట్టిస్తూనే నాధుడే లేరు. అధికారులు కూడా చూసి చూడనట్టుగా చూసి వెళ్ళిపోతున్నారు కానీ, ప్రజల సమస్యను మాత్రం శాశ్వతంగా తీర్చలేక పోతున్నారు. ఇక మున్సిపాలిటీ కమిషనర్ నోముల రవీందర్ అయితే ఆయనకు ఎలాంటి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తుంటారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకంపై వర్తింప చేస్తాం

## -కౌన్సిలర్ తంగేళ్ళపల్లి శ్రీవాణి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో గృహజ్యోతి పథకములో అర్హులైన వారికి వర్తింప చేస్తామని వార్డ్ కౌన్సిలర్ తంగేళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు.వార్డులో కొన్ని కుటుంబాలకు గృహ జ్యోతి పథకంలో సాంకేతిక కారణాలతో అమలు జరగడంలేదని వాడు ప్రజలతో వార్డు ప్రజలతో విద్యుత్ డి ఈ డి.ఎస్ మల్లికార్జున్, ఏ.ఈ. సాయి కృష్ణ తో కలిసి అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి ప్రమాదకరమైన సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కారం చేస్తామని జ్యోతి గృహజ్యోతి పథకాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని లాగిన్ ద్వారా దరఖాస్తు చేస్తున్న ప్రతి పేద కుటుంబానికి అర్హులైన వారికి పథకాన్ని వర్తింప





చేస్తామని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలోఎలిమినేటికుమార్,జోగుఆంజనేయులు, ముత్యాలరాజు,సురేష్,కిష్టయ్య,గొర్రెంకలలక్ష్మి,లక్ష్మి,రేణుక ,పద్మ పుష్ప,గీత,జోగు మంగమ్మ,మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్తు సమస్యలను పరిశీలించారు .

# స్వర్ణగిరికి వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదం





యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.03,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణగిరి ఆలయానికి వెళ్లే దారిలో శనివారం వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.వరంగల్ నుంచి స్వర్ణగిరికి వెళ్తున్న కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుండి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది.ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.స్వర్ణగిరికి వెళ్లే దారికి సరైన సూచిక బోర్డు లేకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు వాపోయారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా కల్వరాల నరసింహ



జనసముద్రం చిన్నంబావి / ఆగస్టు 03

నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ. కల్వరాల గ్రామ వాసికి జిల్లా స్థాయిలో ప్రాధాన్యత కల్పించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా బాధ్యతలు ఇస్తూ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన నమ్మిన బంటు, ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కల్వరాల నరసింహను నియమించారు.మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.పర్యాటక శాఖ అధికారిగా కల్వరాల నరసింహ పదవి బాధ్యతల్లో కొనసాగనున్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంతో నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కల్వరాల నరసింహ కు ప్రత్యేకంగా ఛాంబర్ కేటాయించనున్నారు. సోమశిల,ఉమమహేశ్వరం,మల్లెల తీర్థం,అమ్రాబాద్, మన్ననూర్,శ్రీశైలం,నల్లమల అటవీ ప్రాంతం లాంటి పరిసరాల్లో పర్యాటక శాఖ అధికారిగా బాధ్యతలు అప్పగించడం కల్వరాల గ్రామ గొప్పతనం.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి ఆగష్టు 3 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోల్ల చంటి (ఎన్ ఐ టి) పి హెచ్ డి స్టూడెంట్ తీవ్ర జ్వరం తో ఇటీవల అకాల మరణం చెందినారు.వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు.ఎర్రోల్ల చంటి కుటుంభ సమస్యలు అడిగారు అలాగే ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గొడిశాల యాదగిరి గౌడ్ వారి తల్లి స్వర్గస్తులైనందున వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు కుటుంబ సబ్యులకు నేనున్నానంటూ వారికీ ధైర్యం చెప్పాడు.ఒక (పి హెచ్ డి) స్టూడెంట్ ని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు అతని రెండవ పాప కూడా బ్రెయిన్ కు సంబంధించిన అనారోగ్యం తో ఉండటం.తీవ్రమైన ఆర్థిక సమస్యలతో నలిగిపోతున్న వారి కుటుంబంను రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకుంటాము అన్నారు.



వీరితోపాటు రఘు గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్గేటి ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుఖిని సంతాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ల చైతన్య,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జెగన్, బాబురావు, అంబాలశ్రీకాంత్ ఎర్రోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూపాదేవికి ఘనంగా నివాళులర్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని జిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవికి శనివారం సంస్మరణసభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేసి రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులుమావురపుసుదర్శన్‌రెడ్డి,చేపూరి సత్యనారాయణ, మేకల ప్రభాకర్ యాదవ్, రాజన్నలరాజు, ముద్దసాని రంగన్న, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు పూజలు నిర్వహించిన మాజీ ఎంపిపి సుధాకర్ గౌడ్





యాదాద్రి భువనగిరి జిల్లా

ఆగస్టు.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రోజున మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ గ్రామస్తులతో కలిసి గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించిఅభిషేకాలువస్త్రాలుసమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్ర సంతోషరమేష్,మాజీవార్డ్‌సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి తహసీల్దార్ గా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్)ఆగస్టు.03:

చొప్పదండికి నూతనంగా బదిలీపై వొచ్చిన తహసీల్దార్ పి.నవీన్ కుమార్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నవీన్ కుమార్ కు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగరాజు, త్రిపాల్సింగ్, సీనియర్ అసిస్టెంట్ మోహన్రెడ్డి, ఎలక్షన్ డీటీ మనోజ్కుమార్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు చొప్పదండి తహసీల్దార్ పనిచేసిన జక్కని నరేందర్ కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.



# మహిళలపై హింసను అరికట్టాలి మెరుగు రమణ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 03, స్థానిక బోడేపూడి భవన్ నందు అఖిలభారత ప్రజా తంత్ర మహిళ సమైక్య( ఐద్వా )మధిర మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు తేజ వత్ వజ్రమ్మ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ హింస మరింత పెరుగుతుందని అన్నారు. మహిళల పట్ల చులకన భావన, లైంగిక వేధింపులు, కుటుంబ భారం బాధ్యత, పౌష్టిక ఆహార లోపం వంటి సమస్యలు మహిళలను చుట్టుముట్టి వేధిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కూరగాయల ధరలు సాధారణ పేద ప్రజల బ్రతుకులపై తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నాయని అన్నారు. చాలామంది మహిళలు అనారోగ్య సమస్యలను భరిస్తున్నారు తప్ప ఖర్చులకు భయపడి హాస్పిటల్స్ కు వెళ్లడం లేదని ప్రభుత్వ హాస్పిటల్స్ కు వెళ్లిన మహిళలు సరైన వైద్యం అందటం లేదని అన్నారు. మహిళా సాధికారిత సాధించేందుకు తమ కాళ్లపై తాము నిలబడేందుకు మహిళల పట్ల లైంగిక వేధింపులు పెని శాపం గా మారాయి. పసి పిల్లలపై దారుణాలు జరగటం దురదృష్టకరం అని అన్నారు. చట్టంలోని లుసుకులు, సాంప్రదాయాల్లోని కట్టుబాట్లు, పురుష ఆదిక్యత స్త్రీని బలహీన పరుస్తున్నాయని అన్నారు. ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు తేజావత్ వజ్రమ్మ గౌరరాజు ధనలక్ష్మి రమాదేవి గరపాకుల మంగమ్మ చిర్రా ధనలక్ష్మి దుర్గమ్మ రాణి విజయమ్మ ఎంనర్సులు, మరియమ్మ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలోని సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో రాచకొండ రిజర్వు పోలీసు సిబ్బందికి మెగా హెల్త్ క్యాంప్





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 03: రాచకొండ సిపి జి.సుధీర్ బాబు, ఐపిఎస్ ఆదేశాలతో డిసిపి అడ్మిన్ ఇందిర పర్యవేక్షణలో అంబర్ పేటలోని ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ లో రాచకొండ రిజర్వు పోలీసు సిబ్బందికి ఈ రోజు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.

ఈ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ వారిచే ఉచిత ఆరోగ్య రక్త పరీక్షలు, సౌజన్య డెంటల్ హాస్పిటల్ వారిచే డెంటల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ రోజు జరిగిన హెల్త్ క్యాంపులో 320 మంది వివిధ విభాగాల సీఏఆర్ సిబ్బంది వివిధ రకాల టెస్టులు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంపులో పోలీసు మరియు ఇతర సిబ్బందికి మెడికవర్ హాస్పిటల్, సౌజన్య డెంటల్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది బిపి, షుగర్, ఈసిజి, 2డి ఎకో, డెంటల్ పలు పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమములో శ్రీ శ్యామ్ సుందర్, అడిషనల్ డిసిపి, అడ్మిన్, ఇమ్మన్యుయేల్, ఎసిపి అడ్మిన్, సురేష్, ఎసిపి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, యూనిట్ డాక్టర్ అచ్యుతరావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రా రెడ్డి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సురేందర్ (కార్డియో), డాక్టర్ నిహారిక (గైనకాల్జీ), డాక్టర్ రాధిక (జనరల్ పిజియన్), డాక్టర్ ప్రసాద్, జనరల్ పిజియన్, జనరల్ మేనేజర్ రవి కుమార్, భద్రత పిఆర్వో శివ, సౌజన్య డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అమిత్, డాక్టర్ వైష్ణవి, మార్కెటింగ్ కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే గెట్లపై ప్లె ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ ఆగస్టు.03.
గుడివాడ ప్రతినిధి.

నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలి:ఎంపీ బాలశౌరి
నిర్మాణ పనుల జాప్యంతో ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే రాము
గుడివాడ పట్టణం పామర్రు రోడ్డులో జరుగుతున్న రైల్వే గేట్లపై ప్లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికార యంత్రాంగంతో కలిసి శనివారం పరిశీలించారు.

సందర్భంగా ప్లే ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని నేషనల్ హైవే డి.ఈ సత్యనారాయణ.....
ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా మందకొడిగా నిర్మాణ పనులు జరగడానికి కారణమెంటని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించారు.

నిర్మాణపనుల ఆలస్యం కారణంగా వాహనదారులకు ట్రాఫిక్ తో,ప్రజలు విద్యుత్, త్రాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు.... మార్చి నేలాఖరులోపు నిర్మాణ పనులు తుది దశకు వస్తాయని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీకు చెప్పారు.

ప్లే ఓవర్ నిర్మాణానికి ఉన్న స్థల సేకరణ మరియు



ఇతర కొద్దిపాటి సమస్యలను పరిష్కరించి..... నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామనిఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి తెలియజేశారు.

కేవలం కొందరి నిర్లక్ష్యంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడటం సరికాదని..... కాంట్రాక్టు సంస్థనిర్లక్ష్యంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాల మురళీకృష్ణ,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ,బిజెపి ఇంచార్జ్ దావులూరి సురెంద్రబాబు, మున్సిపల్, రెవెన్యూ, మరియు నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు, గుడివాడ అభివృద్ధికై అధికార యంత్రాంగంతో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... రివ్యూ సమావేశం

**♦వివిధ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడిన....ఎంపీ, ఎమ్మెల్యే**
**♦అన్ని వసతులతో కూడిన గుడివాడను తీర్చిదిద్దడమే తమ లక్ష్యం: ఎమ్మెల్యే రాము**
**♦కేంద్ర ప్రభుత్వ నిధులు వృధా కాకుండా అభివృద్ధికై వినియోగిస్తాం: ఎంపీ బాలసౌరి**



జనసముద్రం న్యూస్ ఆగస్టు.03.
గుడివాడ ప్రతినిధి.

గుడివాడ పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎంపీ వల్లభనేని బాలశౌరి ,ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం సమావేశం అయ్యారు.

ఈసందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులు శాఖల వారీగా సమస్యలను వివరించారు..

. సమస్యలను నివేదికల రూపంలో అందిస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రాము అధికారులతో అన్నారు. టిడ్కో కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రాము మాట్లాడారు.

అనంతరం ఎంపీ వల్లభనేని బాలశౌరి మీడియాతో మాట్లాడుతూగుడివాడలోసమస్యలుతెలుసుకునేందు కు నేడు రివ్యూ సమావేశం నిర్వహించామన్నారు.

త్రాగునీరు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారంతో పాటుగా,వెస్ట్‌మీనేజ్‌మెంట్‌నిర్వహణపై అధికారులతో మాట్లాడామన్నారు.

ప్రధానంగా టీడ్కో కాలనీలో ప్రజల త్రాగునీటి సమస్యలపరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై..... ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎంపీ తెలియజేశారు. కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వం మాదిరి కాకుండా... రాష్ట్ర వాటా చెల్లించి కేంద్ర ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా అమృత్ ఫేజ్ 2, అర్బన్ డెవలప్మెంట్ నిధులు వృధా అవ్వకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ప్రాధాన్యత దృష్ట్యా ఒకదాని తర్వాత ఒకటిగా సమస్యలను పరిష్కరించి, అన్ని వసతులతో కూడిన గుడివాడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

**అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....**

మొదటిసారి సోదరుడు ఎంపీ బాలసౌరీతో కలిసి గుడివాడ అభివృద్ధిపై రివ్యూ సమావేశంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేడు ఆయన ద్వారా అనేక అంశాలపై తనకు అవగాహన కలిగిందన్నారు.

ప్రజలకు మేలు చేసే అనేక అంశాలపై నేడు రివ్యూ సమావేశంలో అధికారులతో మాట్లాడామని ఎమ్మెల్యే రాము అన్నారు.బాలశౌరి లాంటి సమర్ధుడైన నాయకుడితో కలిసి పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని, ఆయన సహకారంతో గుడివాడను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు.

ముఖ్యంగా బైపాస్ రోడ్డుతో పాటుగా, బస్టాండ్ సెంటర్ నుండి నాగవరప్పాడు వరకు గుడివాడ ప్రధాన రహదారి అభివృద్ధికి భరోసా ఇచ్చిన ఎంపీ బాలసౌరీకి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. అభివృద్ధి చెందిన గుడివాడకు.... పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఔత్సహకులు సిద్ధంగా ఉన్నట్లు సమావేశంలో ఎమ్మెల్యే రాము తెలియచేశారు.

మున్సిపల్ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు, జనసేన మచిలీపట్నం ఇంచార్జ్ ఆర్కె, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి,మున్సిపల్, రెవెన్యూ,నేషనల్ హైవే,నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, టీడ్కో, డ్రైనేజీ, రవాణా, పబ్లిక్ హెల్త్, పోలీస్ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) ఆగస్టు.03.

స్థానిక దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లి పాలు వారోత్సవాల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ తల్లి బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచేవి తల్లిపాలు పౌష్టిక ఆహారం పిల్లలకు చాలా మంచిది తల్లి పాలు వల్ల పిల్లలకు కావలసిన విటమిన్స్ . ప్రోటీన్స్ . ఫ్యాట్ వంటివి తల్లి పాలు వల్ల లభిస్తాయి అదేవిధంగా తల్లిపాలు శిశు వుకు ఆరోగ్యం తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పౌష్టిక ఆహారం తల్లి పాలు తాగి పెరిగే పిల్లలకు డయాబెటిస్ వివిధ రకాల వ్యాధులు త్వరగా రావని పిల్లలు తల్లి పాలు తాగడం వల్ల దృఢంగా తయారవుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏఎన్ఎం స్వరాజ్య లక్ష్మి. గర్భిణీలు బాలింతలో
ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది




# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా పొన్నం ప్రభాకర్. ఎర్రోల్ల చంటి కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం ప్రభాకర్.

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ ఆగష్టు 3:

ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోల్ల చంటి (ఎన్ ఐ టి) పి హెచ్ డి స్టూడెంట్ తీవ్ర జ్వరం తో ఇటివల అకాల మరణం చెందినారు.వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ పరామర్శించారు.ఎర్రోళ్ల చంటి కుటుంభ సమస్యలు తెలుసుకొని కుటుంబ సబ్యులకు నేనున్నానంటూ వారికీ ధైర్యం చెప్పాడు.ఒక (ఎన్ ఐ టి ) పి హెచ్ డి స్టూడెంట్ ని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.అతని రెండవ పాప కూడా బ్రెయిన్ కు సంబంధించిన అనారోగ్యం తో ఉండటం.తీవ్రమైన ఆర్థిక సమస్యలతో నలిగిపోతున్న వారి కుటుంబంను రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకుంటాము అన్నారు.వీరితోపాటు రఘు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుఖిని సంతాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ల చైతన్య,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోలి





రాజేశ్వరావు,ఎర్రోళ్ల జెగన్, బాబురావు,అంబాల శ్రీకాంత్ ఎర్రోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ఉచిత పార్య పుస్తకాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

జనసముద్రం న్యూస్, ఆగస్టు 03
కొయ్యలగూడెం మండల రిపోర్టర్:

ఏలూరు జిల్లా , జీలుగుమిల్లి మండలం , జీలుగుమిల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలకు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా విచ్చేసిన పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు ,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ
గత ప్రభుత్వం లో విద్యార్థుల కొరకు హాస్టల్ మరియు మధ్యాహన భోజన వసతి కల్పించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న కనికరించని ప్రభుత్వం నూతనం గా ఎన్నికైన పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు, 10రోజులకే మా పై దృష్టిలో ఉంచి గత వారం ITDA కన్నాపురం లో జరిగిన రివ్యూ మీటింగ్ లో సంబంధిత అధికారులకు చెప్పగానే స్పందించి వెంటనే హాస్టల్ కి ఒక రూమ్ ఏర్పాటు చేసి పక్కనే ఉన్న ట్రైబుల్ వెల్ఫేర్ స్కూల్ నందు భోజన వసతి కల్పించారు, దేవుడిలా మా తరుపు నిలబడి విద్యార్థులకు



వసతికల్పించివారి భవ్యత్ కు పునాదులు వేసినందుకు... విద్యార్థులతరుపున,కాలేజీ లెక్చరర్స్ తరుపున కృతజ్ఞతలు తెలియపరిచారు, అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , మధు, టీడీపీ ప్రెసిడెంట్ సుంకల్లి సాయి, బీజేపీ అధ్యక్షులు చాట్రతి ప్రసాద్ , NDA నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ & ఎలక్ట్రానిక్స్ మీడియా వారు పాల్గొన్నారు.

# పేదలకు పిల్లలకు ఉచితంగా పుస్తకాలు , స్టేషనరీ పంపిణీ




జనసముద్రం న్యూస్,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 03,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఉన్న శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా ఆధ్వర్యంలో కన్నాపురం mppస్కూల్ 40 పేద విద్యార్థులకు పుస్తకాలు స్టేషనరీ పంపిణి చెయ్యడం జరిగింది, ఒక్కొక్క పిల్లలకు ఇంచుమించు 400 రూపాయల వరకు ఖరీదైన పుస్తకాలు పంపిణీ చేశారు , ఇంకా MPP స్కూల్ కి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని కన్నాపురం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బొమ్మ.వెంకట రామగంటలయ్య హామీ ఇచ్చారు, పిల్లలకు మంచి పుస్తకాలు , స్టేషనరీ, MPP స్కూల్ కి కావాల్సిన సదుపాయాలు , సౌకర్యాలు తీర్చడానికిముందుకొచ్చినఆర్యవైశ్య సంఘ సభ్యులందరికీ మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకాయమ్మ ధన్యవాదాలు చెప్పారు,

ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి వెత్సా సత్యనారాయణ, జిల్లా ఆర్య వైశ్య అడ్మిన్ స్టేటివ్ సెక్రటరీ బొమ్మ.వెంకటరామ గంట్లయ్య , మాజీ అధ్యక్షులు బొమ్మ.సూరిబాబు, అధ్యక్షులు గుడిమెట్ల.
సుబ్రహ్మణ్యం,కార్యదర్శి గుడిమెట్ల.గంగాధర్ , కోశాధికారి మట్టే.శ్రీను, సహాయ కార్యదర్శి ఉప్పల. మోహన్ సాయి, అధ్యక్షులు బొమ్మ.పోసిబాబు, కార్యదర్శి అద్దేపల్లి.కేశవ, మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, స్కూల్ స్టాఫ్, ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా... లయన్స్ క్లబ్ పల్నాడు వారి ఆధ్వర్యంలో చక్రధర్ డిగ్రీ కళాశాలలో జరిగిన పాటల పోటీలు



జనసముద్రంన్యూస్, ఆగష్టు 3, పల్నాడు జిల్లా, మాచర్ల. 2.8.2024 అనగా శుక్రవారం పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ పల్నాడు వారి ఆధ్వర్యంలో స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పాటల పోటీలు జరిగినవి. అలాగే స్వర్గీయ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.సాయి మార్కొండా రెడ్డి, డైరెక్టర్ ఏం. మహేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు వ్యవస్థాపకులు, గవర్నర్స్, అడ్వైజర్ చుండూరు వెంకటేశ్వర్లు, సెక్రటరీ అంకారావు, పాస్ట్ ప్రెసిడెంట్ చెన్నాలు మరియు విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. పాటల పోటీలలో మొదటి బహుమతి కే. మహేశ్వరి, రెండవ బహుమతి కే. లక్ష్మానాయక్, మూడో బహుమతి ఎస్.కె నగ్మా , కన్సోలేషన్ బహుమతులను శ్రావణి మరియు ఎస్ కే సాజితాలు పొందారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram